జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



ప్రజాపాలన దినపత్రికలో మంత్లీ అడ్వర్టైజ్‌మెంట్స్

4x5. Rs. 13,000/- p.m.

8x10. Rs. 24,000/- p.m.

12x10. Rs. 36,000/- p.m.

5 లైన్ల క్లాసిఫైడ్ యాడ్ రూ.5000/- p.m.

Quarter Page (16x20) Ad (1st Page) Rs. 96,000/- p.m.

Contact : 8886022523, 9000621111, 9948725373



సంపుటి 7 సంచిక 302 | హైదరాబాద్, జనవరి 13 శనివారం 2024 | 8 పేజీలు | వెల : 5.00




# మాయామశ్చీంద్ర!

## సర్కారీ దఫ్తర్ల నుంచి ఫైళ్లు మాయం

- ధరణిలో కరస్పాండెన్స్ కాగితాల్లేవ్!
- నీటి పారుదల శాఖలోనూ అదే తీరు
- తలసాని ఆఫీసు నుంచి సబిత కార్యాలయం వరకు అదే వైఖరి
- సీనియర్ ఐఏఎస్ ల మెడకు ఉచ్చు?
- లేదంటే కిందివారే బలిపశువులు
- అక్రమాలు బయటపడతాయనేనా?
- సీరియస్ గా పరిగణిస్తున్నరాష్ట్ర ప్రభుత్వం



హైదరాబాద్ ప్రజాపాలన ప్రతినిధి:

అక్రమాల పుట్ట పగులుతుందనే భయం గత ప్రభుత్వంలో కీలకంగా పనిచేసిన వారిని వెంటాడుతోంది. ఇందుకోసం వాళ్లంతా ఆధారాలు మాయం చేసే పనిలో పడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కొందరు ఫైళ్లు మాయం చేయడమే పనిగా పెట్టుకున్నారు. సర్కారు చేసిన తప్పిదాలు, రూల్స్ కు విరుద్ధంగా తీసుకున్న నిర్ణయాలు సీనియర్ ఐఏఎస్ అధికారుల మెడకు చుట్టుకుంటున్నాయి. కొందరు తెలివిగా సైడ్ అయిపోతూ కిందివారిని బలిపశువులను చేసేందుకు ప్రయత్నిస్తున్నారని

(మిగతా 2లో..)



## ఆకాశ్ ఎన్‌జి క్షిపణి ప్రయోగం విజయవంతం

న్యూఢిల్లీ : ఒడిశా తీరం నుంచి నవ తరం ఆకాశ్–ఎన్‌జి క్షిపణిని భారత్ శుక్రవారం విజయవంతంగా పరీక్షించింది. దీనితో మన దేశ సైనిక సత్తాకు మరింత పదును చేకూరినట్లు అయింది. ఒడిశా చాందీపూర్‌లోని ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ నుంచి ఉదయం 10.30 గంటలకు క్షిపణిని పరీక్షించినట్లు రక్షణ మంత్రిత్వశాఖ వెల్లడించింది. ఆకాశ్–ఎన్‌జి క్షిపణి శ్రేణి సుమారు 80 కిలో మీటర్లు. 'క్షిపణి పరీక్ష సమయంలో లక్ష్యాన్ని ఆయుధ వ్యవస్థ విజయవంతంగా అడ్డుకుని ధ్వంసం చేసింది' అని రక్షణ మంత్రిత్వశాఖ ఒక ప్రకటనలో తెలియజేసింది. 'క్షిపణి పరీక్షను డిఆర్‌డిఒ, భారత వైమానిక దళం, భారత్ డైనమిక్స్ లిమిటెడ్, భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ సీనియర్ అధికారులు వీక్షించారు' అని మంత్రిత్వశాఖ తన ప్రకటనలో తెలియజేసింది. విజయవంతంగా క్షిపణి పరీక్ష నిర్వహించినందుకు సదరు ప్రభుత్వ రంగ సంస్థలను రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రశంసించారు.

## కెకెఎం ఎడ్యుకేషనల్ సొసైటీ, స్నేహ గ్రూప్ మరియు బంధుమిత్రులతో ఆత్మీయ సమ్మేళనం..



చింతలపూడి (ప్రజాపాలన ప్రతినిధి): ఎన్నో ఏళ్లుగా కలిసి మెలసి ఉన్న వారు కాలం గడుస్తున్న కొద్దీ తమ తమ వృత్తులు, పనుల రీత్యా దూరంగా ఉంటున్నా ఒకేసారి ఒక్కచోట చేరి ఆత్మీయంగా పలకరించుకునే కార్యక్రమమే ఆత్మీయ సమ్మేళనం, ఈ కార్యక్రమం మిగతా వారికి మామూలుగానే కనిపించినా ఆ కార్యక్రమానికి హాజరయ్యే వారికి తెలుస్తుంది దాని ప్రాముఖ్యత ఏంటో... అటువంటి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం గుంటూరు జిల్లా పొన్నూరు మండలం చింతలపూడి లోని ఆర్ కె గార్డెన్స్ లో బంధుమిత్రులతోపాటు కె కె ఎం ఎడ్యుకేషనల్ సొసైటీ మరియు స్నేహ సంస్థలు సంయుక్తంగా నేడు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వారిలో ఒకరుగా ఉంటూనే గత 24 సంవత్సరాలనుండి సామాజిక సేవ చేయడమే కాకుండా, విద్య, వైద్యం, నిరుద్యోగులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రజలతో మమేకం అవుతున్న స్నేహ సంస్థల చైర్మన్ డాక్టర్ కటికల శివభాగ్యరావు హాజరు కానున్నారు. ఆత్మీయులందరు ఒకే చోట చేరే ఈ కార్యక్రమానికి ఈసారి కొంత ప్రాధాన్యత సంతరించుకుంది. ఎన్నో ఏళ్లుగా ప్రజా సేవలో ఉన్న శివ భాగ్యారావు హాజరవడం ఒక విశేషం అయితే ఆయన ఈ మధ్యే ఆల్ తెలుగు ప్రజా పార్టీ అనే నూతన రాజకీయ పార్టీ స్థాపించి ఆ పార్టీని ఎన్నికలకు సమాయాత్తం చేస్తుండడం. అయితే ఈ కార్యక్రమంలో శివ భాగ్యారావుకు అత్యంత సన్నిహితులు హాజరయ్యే అవకాశం ఉండడంతో ఆయన ఈ ఎన్నికల్లో ఎక్కడ నుండి పోటీ చేస్తారో అని వారి మధ్య చర్చకు వచ్చే అవకాశం ఉందంటున్నారు విశ్లేషకులు. 20 24 ఎన్నికలలో ఏ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారో అని ఆల్ తెలుగు ప్రజా పార్టీ కార్యకర్తలతో పాటు పలు ప్రజాసంఘాలు, సామాజిక సేవా సంఘాలు, ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

## నిమ్స్‌లో వంద రోబోటిక్ సర్జరీలు విజయవంతం



పంజాగుట్ట : నిమ్స్ ఆస్పత్రిలో 100 రోబోటిక్ సర్జరీలను వైద్యులు విజయవంతంగా పూర్తి చేశారు. సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ (35), యూరాలజీ(48), సర్జికల్ ఆంకాలజీ(17), విభాగాల వైద్యులు శుక్రవారం నాటికి 100 సర్జరీలను పూర్తి చేసినట్లు ఆస్పత్రి డైరెక్టర్ బీరప్ప గారికి నివేదికను ఇచ్చారు. ఆస్పత్రిలో రోబోటిక్ శస్త్ర చికిత్సలు గతేడాది జూలైలో ప్రారంభమయ్యాయి. అప్పటి నుంచి మూడు విభాగాల వైద్యులు అత్యంత సంక్లిష్టమైన చికిత్సలను పూర్తి చేశారు. అత్యంత క్లిష్టమైన సర్జరీ అయిన రోబోటిక్ సర్జరీలో కేవలం రంధ్రాలను వేసి చేస్తారు. ఈ ప్రక్రియ మొత్తం పరికరాలతో పాటు, కెమెరా సర్జరీ చేసే వైద్యుడి నియంత్రణలోనే ఉంటుంది. శరీరంలోని ఏ ప్రదేశాన్ని అయినా వైద్యుడు స్పష్టంగా చూసేందుకు వీలుంటుంది. ఈ ఆధునిక యంత్రాలతో అతి తక్కువ సమయంలోనే అద్భుతాలు సృష్టిస్తున్నారు. వైద్యులను అభినందించిన డైరెక్టర్ బీరప్ప గారు. అతి తక్కువ సమయంలోనే శస్త్ర చికిత్సలను విజయవంతంగా పూర్తి చేసిన యురాలజీ వైద్యులు ప్రొఫెసర్ రాహుల్ దేవ్ రాజ్ గారు, ప్రొఫెసర్ రాంరెడ్డి గారు, డా.విద్యాసాగర్ గారు, సర్జికల్ ఆంకాలజీ విభాగాధిపతి రాజశేఖర్, సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ వైద్యులు డా. వేణు మాధవ్, డా వర్మ, అనస్థీషియా ప్రొఫెసర్ నిర్మల మరియు నర్సింగ్ ఇతర సిబ్బందిని అభినందించారు.

## తెలంగాణ కేబినెట్ సబ్ కమిటీ భేటీ..



హైదరాబాద్, : సచివాలయంలోని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఛాంబర్ లో కేబినెట్ సబ్ కమిటీ సమావేశమైంది. ఈ సమావేశంలో మంత్రులు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు, అధికారులు పాల్గొన్నారు. ఈ భేటీలో ఆరు గ్యారెంటీల అమలు, మార్గదర్శకాలపై చర్చిస్తున్నారు. అంతేకాకుండా.. ఈ నెల చివరి నాటికి అభయ హస్తం దరఖాస్తులు ఆన్‌లైన్‌లో ఎంట్రీ పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఎంత మంది లబ్ధిదారులన్న దానిపై క్లారిటీ రానుంది. ఈనెల చివరిన లేదా వచ్చే నెలలో గ్యారెంటీ అమలుపై తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది.

## 420 హామీలు చేసేంతవరకు కాంగ్రెస్‌ను వెంటబడి తరుముతాం: కెటిఆర్



హైదరాబాద్ : పదేళ్లో తాము చేసిన అభివృద్ధి కనిపిస్తుంటే కళ్ళు లేని కబోదిలా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తుందని మండిపడ్డారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ఇప్పుడే ట్రైలర్ స్టార్ట్ అయిందని , ఫిబ్రవరి నుంచి అసలు సినిమా చూపిస్తామని కాంగ్రెస్ ను హెచ్చరించారు.. తెలంగాణ భవన్ లో నేడు జరిగిన భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ సన్నాహక సమావేశంలో నాయకులకు , కార్యకర్తలకు కేటీఆర్ దిశా నిర్దేశం చేశారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ఒక్కో హామీకి తిలోదకాలు ఇస్తున్నదని మండిపడ్డారు.. అధినాయకుడు కేసీఆర్ ప్రజా క్షేత్రంలోకి రాగానే కాంగ్రెస్ పార్టీకి సినిమా స్టార్ట్ అవుతుందని అన్నారు (మిగతా 2లో..)

# ఫిబ్రవరి మూడో వారంలో అసెంబ్లి బడ్జెట్ సమావేశాలు..



హైదరాబాద్, : అసెంబ్లి బడ్జెట్ సమావేశాలను ఫిబ్రవరి మూడో వారంలో ప్రారంభించేందుకు ప్రభుత్వం వ్యూహరచన చేస్తోంది. కేంద్రంలోని ఎన్డిఏ ప్రభుత్వం ఫిబ్రవరి 1వ తేదీన పార్లమెంటు ఉభయ సభల్లో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్న సంగతి తెలిసిందే. కేంద్రం ప్రవేశపెట్టే బడ్జెట్‌లో కేటాయించే నిధులను దృష్టిలో ఉంచుకుని తెలంగాణ వార్షిక బడ్జెట్ అంచనాలను రూపొందించాలన్న నిర్ణయానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చినట్టు తెలుస్తోంది. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక తొలిసారిగా భారత ప్రధాని నరేంద్ర మోడీని కలిసిన సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రాష్ట్రానికి రావలసిన నిధులు జాతీయ స్థాయి ప్రాజెక్టులు రక్షణ శాఖకు చెందిన భూముల బదలాయింపు తదితర అంశాలను ఆయన దృష్టికి తీసుకు రాగా, అందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హెూదా కల్పించాలని కూడా కోరిన సంగతి తెలిసిందే. అయితే జాతీయ హెూదా విధానానికి స్వస్తి పలికామని, జాతీయ హెూదా కల్పిస్తే అందుకు ఇచ్చే మొత్తం నిధులను మాత్రం ప్రభుత్వానికి విడుదల చేస్తామని, అయితే ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించాలని కేంద్ర జలవనరుల శాఖ మంత్రి తనను కలిసిన సీఎం రేవంత్, సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు ఉభయ సభల ముందుంచే ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో పాలమూరు–రంగారెడ్డికి నిధులను కేటాయిస్తుందన్న నమ్మకంతో తెలంగాణ ప్రభుత్వం ఉన్నట్టు సమాచారం. ఇలా ఆయా రంగాలకు నిధులను కేటాయించాలని కోరామని, (మిగతా 2లో..)


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో–ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS | SNEHA CLUB | PAY BACK TO SOCIETY | SNEHA GROUP OF ORGANISATIONS 23 YEARS CELEBRATIONS

(Regd. No.AMC/VSP/DCO/2008/2446 Dated 07-03-2008)

BENEFITS

- Safe and confidential
- High rate of Interest On Deposits
- No Income Tax deduction on Interest Payment
- Financial growth to all
- Support Your Business
- Easy Sanction of loan to share holders
- Dividend paid to the Share holders (since 10 Years)

Schedule of Interest Rates on Fixed & R.D.Accounts

| Term | | General | Senior Citizens |
|---|---|---|---|
| 91 Days | - 179 Days | 8.25% | 8.75% |
| 180 Days | - 1 Year | 9.25% | 9.75% |
| 1Year | - 2 Years | 10.25% | 10.50% |
| 2 Years | - 3 Years | 10.50% | 10.75% |
| 3 Years | - 5 Years | 11.00% | 11.50% |
| Above 5 Years | | 12.00% | 12.50% |
| Saving Bank A/C | | 5.00% | 5.00% |
| Recurring deposit | | 6.00% | 6.50% |

Money Multiplier Scheme

Your valuable money is Double in 7 Years

Minimum 10,000/- and above

SPS

సంవత్సరానికి 11.00%వడ్డీ ఇవ్వబడును. మీ డిపాజిట్ పై లభించే వడ్డీ

| | |
|---|---|
| రూ. 1,00,000/- | రూ. 11,000/- |
| రూ. 5,00,000/- | రూ. 55.000/- |
| రూ. 10,00,000/- | రూ. 1,10,000/-* |

*షరతులు వర్తిస్తాయి

ఆంధ్రప్రదేశ్ : విశాఖపట్నం : 0891-2791205,9246663046,7660027696 | చింతలపూడి : 7660027675

తెలంగాణ : హైదరాబాద్ : 040-23233989, 7660027682 | పొన్నూరు : 9618444604

ఆంధ్రప్రదేశ్ : డోర్.నెం.50-61-3, సీతంపేట, రాజేంద్రనగర్, విశాఖపట్నం-530016

తెలంగాణ : డోర్.నెం. 6-29÷3,మూడవ అంతస్తు , దౌలత్‌ప్లాజ, లక్డీకాపూల్, హైదరాబాద్-500 004.

E-mail:snehamacsltd@gmail.com

## కార్మికులకు రావాల్సిన సబ్బులు, నూనెలు, బట్టలు ఇవ్వాలి



మంచిర్యాల టౌన్, జనవరి 12, ప్రజాపాలన: మున్సిపాలిటీ కార్మికులకు రావాల్సిన సబ్బులు, నూనెలు, బట్టలు, చెప్పులు ఇవ్వాలని శుక్రవారం రోజు తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ పారిశుద్ధ్య, నీటి సరఫరా ఎలక్ట్రిషన్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న 345 మంది కార్మికులకు గత సంవత్సరం 2023, 2024 సంవత్సరంకు రావాల్సిన సబ్బులు, నూనెలు, బట్టలు, 2 జతల చెప్పులు వెంటనే 345 మంది కార్మికులకు వెంటనే అందజేయాలని కోరారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ స్పందించి వారికి ఇచ్చే భత్యములన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సుదమల్ల అశోక్ తేజ, జిల్లా ముఖ్య సలహాదారుడు రామగిరి బానేష్, గౌరవ అధ్యక్షులు. దేవి సత్యం, ప్రధాన కార్యదర్శి ఆవునూరి గోపాల్, యూనియన్ నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య శ్రీరాముడు బీజేపీకి సొంతం కాదు

**ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు**



మంచిర్యాల టౌన్, జనవరి 12, ప్రజాపాలన : అయోధ్యలోని శ్రీరాముడు బీజేపీకి సొంతం కాదు ఆస్తి అంతకన్నా కాదని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు. శుక్రవారం తన నివాస గృహంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్యే బీజేపీ తీరును నిశితంగా ఆక్షేపించారు. శ్రీరాముని పేరుతో ఓట్ల రాజకీయం చేయడం శోచనీయం అని అన్నారు. శ్రీరాముడు ప్రపంచంలోని ప్రతి హిందువు ఆరాధ్యదైవమని అన్నారు. కాంగ్రెస్ హిందువు, శ్రీరామునికి వ్యతిరేకమనే ప్రచారం ప్రజల్లోకి తీసుకువెళ్లాలనే బీజేపీ కుట్రను ఖండించారు. శ్రీరాముని కల్యాణం తరువాత అక్షింతలను పంచడం ఆనవాయితీ కాగా విగ్రహాల ప్రాణప్రతిష్ఠ ముందు అక్షింతలను పంచడం విడ్డురంగా ఉందని విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో అనేక హిందువు దేవాలయాలు, శ్రీరాముని ఆలయాలు నిర్మాణం జరిగాయని ఆయన విషదీకరించారు. ఇప్పటికైనా బీజేపీ శ్రేణులు దేవుని పేరుతో సెంటిమెంట్ రగిలించి ఓట్లు పొందాలనే ఆలోచనకు స్వస్తిపలకాలని సూచించారు. సెంటిమెంట్ ను అడ్డుపెట్టుకుని అధికారంలోకి రావాలనే కేసీఆర్ పరిస్థితి ఇప్పుడు ఎలా ఉందో రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కూడా నరేంద్రమోదీ ఓటమి చెంది రాహుల్ గాంధీ ప్రధాని కావడం తథ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేట మేయర్కు శుభాకాంక్షలు



కుత్బుల్లాపూర్, జనవరి 12, (ప్రజాపాలన) : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కు స్వచ్ఛ సర్వేక్షణ్ 2023 అవార్డ్ పొందిన నేపథ్యంలో శుక్రవారం హిల్ కౌంటీ వాసులు,సీనియర్ నాయకులు,యువ నాయకులు,నిజాంపేట్ గ్రామస్థులు నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలను నీలా గోపాల్ రెడ్డి ని,సీనియర్ నాయకులు కొలను గోపాల్ రెడ్డిలను మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.అదే విధంగా మేయర్ దంపతులకు శ్రీ రామ జన్మ భూమి తీర్థ క్షేత్ర సభ్యులు అయోధ్య శ్రీ రామ మందిరం నుండి వచ్చిన అక్షింతలను, శ్రీ రాముడి చిత్ర పటాన్ని అందించారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు రూప్నర్ రమేష్**



ఆసిఫాబాద్ జిల్లా జనవరి 12 (ప్రజాపాలన,ప్రతినిధి) : స్వామి వివేకానంద జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ రూప్నర్ రమేష్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో సంఘం నాయకులతో కలిసి స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి వారు చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ "లే మేలుకో గమ్యం వేరే వరకు విశ్రమించకు" అంటూ యువతను చైతన్య పరుస్తూ ఉత్తేజపరిచిన మహనీయుడు అని, వివేకానందుని జన్మదినాన్ని భారత దేశ యువజన దినోత్సవం గా జరుపుకుంటామని, మన దేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచానికి చాటి చెప్పిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి గాజుల జక్కయ్య, ఉపాధ్యక్షుడు బాలేష్, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవిడకు ప్రణయ్, జిల్లా కార్యదర్శి మిట్ట తిరుపతి, బీసీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మారుతి పటేల్, డివిజన్ అధ్యక్షుడు ప్రశాంత్, ముజాహిద్, తదితరులు పాల్గొన్నారు.

## అవార్డుకు జిల్లా అధికారి ఎంపిక కావడం అభినందనీయం

**జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**



ప్రజాపాలన, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 12 : వ్యవసాయ రంగంలో కృషిని గుర్తించి, తదుపరి ప్రయత్నాలను ప్రేరేపించడానికి వివిధ విభాగాలలో ఏరువాక ఫౌండేషన్ వారు అందించే ప్రతిష్టాత్మకమైన ఏరువాక వ్యవసాయ వార్షిక అవార్డులకు జిల్లా అధికారి ఎంపిక కావడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్లో వార్షిక అవార్డుకు ఎంపికైన జిల్లా పశు వైద్య, సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డా? వై. రమేష్కుమార్కు మొక్కలను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయాభివృద్ధికి కృషి చేస్తున్న వ్యవసాయ కళాశాలలు, అనుభంద విభాగాలలో, వ్యవసాయ కంపెనీలు, కెవికెలలో పని చేస్తున్న శాస్త్రవేత్తలు, విద్యార్థులు, అగ్రి యాప్స్, సామాజిక మాధ్యమాల నిర్వాహకుల, సృజనాత్మక రైతుల యొక్క విశిష్టమైన సేవలను ఏరువాక ఫౌండేషన్ గుర్తించి ఈ అవార్డులను అందిస్తుందని, ఈ క్రమంలో ఈ సంవత్సరం ఉత్తమ శాస్త్రవేత్త విభాగంలో పశువైద్య విస్తరణ నిపుణులుగా ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఈ నెల 20, 21 తేదీలలో మేడ్చల్లోని స్కూల్ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్సెస్-దూలపల్లి లో జరుగనున్న అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమానికి హాజరు కావడం జరుగుతుందని, వ్యవసాయ, అనుబంధ సంఘాల నిపుణులచే ఎగ్జిబిషన్, సెమినార్, ప్యానల్ చర్చలు జరుగుతాయని తెలిపారు.

## సాంకేతిక విద్యాసంస్థలకై సీఎం దృష్టికి తీసుకువెళ్లాలి

**డిసిసి అధ్యక్షుడు విశ్వ ప్రసాద్ రావుకు వినతి**



ఆసిఫాబాద్ జిల్లా జనవరి 12 (ప్రజాపాలన,ప్రతినిధి) : జిల్లాలో సాంకేతిక విద్యాసంస్థలు పాలిటెక్నిక్, అగ్రికల్చర్, డిప్లమా, ఐటిఐ, ల ఏర్పాటు కై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లాలని కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు శుక్రవారం డీసీసీ జిల్లా అధ్యక్షులు కొక్కిరాల విష ప్రసాద్ రావు నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాంకేతిక విద్యా విధానం ఇల్లాలు లేని కారణంగా వేలాది మంది విద్యార్థులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఆర్థికంగా వెనుకబడిన ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనార్టీ, విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని జిల్లాలో ఆర్య శిక్షణ సంస్థలు ఏర్పాటు చేయాలనిఅన్నారు. తిర్యాని మండల కేంద్రంలో 2 కోట్లతో పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయడానికి ఐటీడీఏ నిధులు మంజూరు చేసి కళాశాల భవనానికి కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ స్పష్టమైన హామీ ఇచ్చారని అన్నారు. ఇట్టి విషయాన్ని పార్టీ జిల్లా అధ్యక్షులుగా మీ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పనులను వేగవంతం చేసే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అనుబంధ యూత్ జిల్లా అధ్యక్షుడు గుండా శ్యామ్, జేఏసీ కన్వీనర్ రమేష్, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్, నాయకులు శ్రీకాంత్, ఎన్నం శ్రీకాంత్, రసీద్, ఎండి ముజంబిల్, తదితరులు పాల్గొన్నారు.

# 420 హామీలు చేసేంతవరకు కాంగ్రెస్‌ను వెంటబడి తరుముతాం: కెటీఆర్

(మొదటిపేజీ తరువాయి)

**420 హామీలు కాంగ్రెస్ అమలు చేయాల్సిందే**

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలు అమలు చేసేంత వరకు ప్రజల తరుపున పోరాటం చెయ్యాలన్నారు.అయిదే ఏళ్ల పాటు హామీలు అమలు చేసే వరకూ కాంగ్రెస్ పార్టీని వదిలి పెట్టే ప్రసక్తే లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీల పుస్తకంను బైబిల్, ఖురాన్, భగవద్గీత లాగ చదవి అవి అమలు చేసేంత వరకు వదలొద్దని తెలిపారు. తన రాజకీయ జీవితంలో ఒక్క నెలలోనే ప్రజల వ్యతిరేకతను మూటగట్టుకున్న ప్రభుత్వం ఒక్క కాంగ్రెస్ మాత్రమే అన్నారు. ఎన్నికల్లో ఎదురు దెబ్బలు, గెలుపులు సహజమన్నారు. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగంను కాంగ్రెస్ పార్టీ కరపత్రంలా మాట్లాడించారని తెలిపారు. కేసీఆర్ పైన ఇష్టం వచ్చినట్లు దుష్ప్రచారం చేయించారని తెలిపారు. సెక్రటేరియట్ మీడియా పాయింట్ లో మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాష్ రావు మాట్లాడుతున్నారని అన్నారు.

**కాళేశ్వరంపై విచారణను స్వాగతిస్తున్నాం: పోచారం**

బీఆర్ఎస్ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. కాళేశ్వరం పై విచారణ చేసుకోండి స్వాగతిస్తున్నమని అన్నారు. తప్పు తేలితే శిక్ష పడుతుందని అన్నారు. కాళేశ్వరంను పట్టుకుని ఎందుకు వేలాడుతున్నారు ? అని ప్రశ్నించారు. నిర్మాణంలో చిన్న చిన్న పొరపాట్లు జరుగుతాయని, నిర్మాణ సంస్థ బాధ్యత తీసుకుంటుందని అన్నారు. ప్రాజెక్ట్ రిజర్వాయర్ లలో ఉన్న నీటిని సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ సర్కార్ కు సూచిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నీటి విడుదలపై తొందరగా నిర్ణయం తీసుకోవాలని అన్నారు. యాసంగి పంట దిగుబడి తగ్గుతుంది అని అంటున్నారని తెలిపారు. రైతులు పంట పండించుకునే అవకాశం ఇవ్వడం నీటిని విడుదల చేయండని అన్నారు. మహారాష్ట్ర నుంచి నీటిని తీసుకురావాలన్న కాంగ్రెస్ సర్కార్ ఆలోచన అనాలోచితం అని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ మంత్రులు జగదీష్ రెడ్డి, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, జెడ్పీ చైర్మన్లు, మాజీ చైర్మన్లు, మేయర్లు, మాజీ మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, మాజీ మున్సిపల్ చైర్మన్లు, వివిధ కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు, నియోజకవర్గాల ఇన్‌చార్జీలు, జిల్లా పార్టీ అధ్యక్షులు, పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్యనేతలు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి మూడో వారంలో అసెంబ్లి బడ్జెట్ సమావేశాలు..

(మొదటిపేజీ తరువాయి)

కేంద్రం సానుకూలంగా స్పందించే అవకాశం ఉందన్న సంకేతాలు వెలువడుతున్నాయని ఆర్థిక శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. బడ్జెట్‌లో తెలంగాణకు కేంద్రం పెద్దపీట వేస్తుందన్న విశ్వాసంతో ఉన్న సీఎం రేవంత్ ఆ వివరాలు వచ్చాకే బడ్జెట్ రూపకల్పనకు నడుం బిగించాలన్న నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం.

ఈ దఫా ఓటాన్ అకౌంట్ బడ్జెట్టే

తెలంగాణాలో కొత్తగా కొలువుదీరిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తి స్థాయి వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టాలా లేక ఓటాన్ అకౌంట్ బడ్జెట్టా అనే విషయంలో ఎటూ తేల్చుకోలేకపోతోంది. ప్రతి ఏటా కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు ఉభయ సభల్లో వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెడుతుంది. అయితే ఏప్రిల్ నెలలో లోక్ సభ ఎన్నికలు జరుగుతుండడంతో ఈ నాలుగు నెలలు ప్రభుత్వ నిర్వహణకు ఈ దఫా ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టాలని నిర్ణయించింది.కేంద్రం బడ్జెట్‌ను ప్రవేశపెట్టాక అందులో పొందుపరిచే గణాంకాలను పరిగణలోకి తీసుకుని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు వార్షిక బడ్జెట్‌ను సిద్ధం చేసుకుంటాయి. కేంద్ర బడ్జెట్‌లో పొందుపరిచే గణాంకాలను పరిగణలోకి తీసుకుని తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వార్షిక బడ్జెట్‌ను రూపొందించే ఆనవాయితీ కొనసాగుతోంది. కేంద్ర ప్రభుత్వం ఓటాన్ అకౌంట్‌ను పార్లమెంటు ఉభయ సభల్లో ప్రవేశపెట్టాలని నిర్ణయించడంతో తెలంగాణ ప్రభుత్వం కూడా ఇదే బాటలో ముందుకు వెళ్లాలని ప్రతిపాదించిందన్న ప్రచారం జరుగుతోంది.అయితే 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ రూకల్పనపై అవసరమైన ప్రతిపాదనలు ఆర్థిక ప్రణాళిక శాఖలు సిద్ధం చేసినట్టు సమాచారం. జనవరి 9వ తేదీ లోపు శాఖల వారీగా బడ్జెట్ ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని ఆయా శాఖల ముఖ్య కార్యదర్శులు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు కార్యదర్శులను ఆదేశించినట్టు తెలుస్తోంది. ఈ మేరకు 52 పేజీలతో సిద్ధం చేసిన విధివిధానాలను ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు ఆయా శాఖలకు పంపించినట్టు చెబుతున్నారు. ఆయా శాఖల నుంచి బడ్జెట్ ప్రతిపాదనలు ఆర్థిక శాఖకు చేరుతుండగా వీటన్నింటినీ క్రోడీకరించి నివేదిక సిద్ధం చేయనున్నట్టు సమాచారం. ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలు, ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీల అమలుకు నిధులెన్ని అవసరమవుతాయన్న విషయంలో స్పష్టత ఇవ్వాలని ఇప్పటికే సీఎం రేవంత్ ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును కోరినట్టు సమాచారం. తెలంగాణాలో ప్రభుత్వం మారడంతోపాటు ప్రాధాన్యతలు కూడా మారడంతో గత ప్రభుత్వం అమలు చేసిన కార్యక్రమాలకు ఎంత మేర నిధులను కేటాయించారు? అందులో ఖర్చు చేసిందెంత? అన్న వివరాలను పరిశీలించి బడ్జెట్‌ను రూపొందించాలని భావిస్తున్నట్టు సమాచారం.కొత్త పథకాలను ఎప్పటి నుంచి అమలు చేయాలి? ఇందుకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఎంత మేర నిధులవసరమన్నది కూలంకషంగా చర్చించి బడ్జెట్‌ను ప్రతిపాదించాలని భావిస్తున్నారు. అయితే పూర్తి స్థాయి బడ్జెట్‌కు అవసరమైన సమాచారాన్ని ఆర్థిక శాఖ తెప్పిస్తున్నా ఈ ఏడాదికి ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టేందుకే ప్రభుత్వం మొగ్గుచూపుతున్నట్టు ప్రచారం జరుగుతోంది.

హామీల అమలెలా?

తెలంగాణాలో కొత్తగా అధికారాన్ని చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో అనేక హామీలిచ్చింది. వీటిని పూర్తి స్థాయిలో అమలు చేయాలంటే పూర్తి బడ్జెట్‌ను ప్రవేశపెట్టాలన్న చర్చ జరుగుతోంది. లేని పక్షంలో ఆర్థిక ఇబ్బందులు ఉత్పన్నమవుతాయన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ఎన్నికలకు ముందే కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రకటించింది. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే చెప్పిన ఈ గ్యారెంటీలను అమలు చేసి తీరుతామని ప్రజలకు భరోసా ఇచ్చింది.అయితే కేంద్ర ప్రభుత్వం మాదిరిగా ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెడితే గ్యారెంటీల అమలుతో పాటు ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన హామీలను నెరవేర్చేందుకు సాంకేతిక పరమైన సమస్యలు తలెత్తుతాయని భావిస్తున్నట్టు సమాచారం. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెడితే పరిమితంగా కేటాయింపులు ఉంటాయని చెబుతున్నారు.

20 రోజులపాటు సమావేశాలు

శాసనసభ బడ్జెట్ సమావేశాలను ఇరవై రోజులకు తక్కువకాకుండా నిర్వచహించాలన్న పట్టుదలతో ఉన్నట్టు సమాచారం. ఈ సమావేశాల్లో కీలక బిల్లులను ప్రవేశపెట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. జిల్లాల పునర్విభజన అంశంతో పాటు సాగునీటి ప్రాజెక్టుల్లో జరిగిన అవినీతి, విద్యుత్ కొనుగోలు ఒప్పందాల్లో భారీగా అక్రమాలు తదితర అంశాలను చర్చిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించారు.

# మాయామశ్చీంద్ర!

మొదటిపేజీ తరువాయి

తెలుస్తోంది. ధరణిలో పెద్దస్థాయిలో జరిగిన లావాదేవీలకు సంబంధించిన కీలక పత్రాలు మాయమైనట్టు తెలుస్తోంది. వందల ఎకరాల్లో క్లియరెన్స్ ఇచ్చిన కేసుల్లో, కరస్పాండెన్స్ కాగితాలు లేకుండా కుట్ర చేస్తున్నట్లు సమాచారం. అక్రమాలు బయటపడకుండా, తాము ఇరుక్కోకుండా ఆఫీసర్లు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారనేది చర్చనీయాంశంగా మారింది. కింది స్థాయి సిబ్బంది, ధరణి ఆపరేటర్ల పై నెపం పెట్టి తప్పించుకోవాలని చూస్తున్నట్టు రెవెన్యూ శాఖలో చర్చ నడుస్తోంది. ధరణి అక్రమాలపై అప్పటి సీనియర్ ఐఏఎస్ అధికారులపైనా ఆరోపణలు వచ్చాయి. పోర్టల్ రూపకల్పన నుంచి భూముల అక్రమ బదలాయింపు వరకు వాళ్లు కీలకంగా వ్యవహరించారని ఆరోపణలు వచ్చాయి. మొన్నటి వరకు అందులో కొందరు కీలక స్థానాల్లో కొనసాగారు. వాళ్లు గత ప్రభుత్వ హయాంలో రూ.వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను సరైన ఆర్డర్లు లేకపోయినా, దొడ్డిదారిన ప్రైవేటు వ్యక్తులకు, కంపెనీలకు కట్టబెట్టారనే విమర్శలున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అక్రమాల పై జ్యుడీషియల్ ఎంక్వైరీకి సర్కారు సిద్ధమవుతున్న తరుణంలో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్ శాఖ ఎంట్రీ ఇచ్చింది. 12 చోట్ల ఏకకాలంలో సోదాలు నిర్వహించి ఫైళ్లను స్వాధీనం చేసుకుంది. అందులో కీలక ఫైళ్లు మాయమైనట్టు అధికారులు చెబుతున్నారు.

### గొర్రెల అవినీతి బయటపడ్తుందనా?

ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణం చేసిన మర్నాడే మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఓఎస్డీ కల్యాణ్.. పశు సంవర్ధక శాఖలోని ఫైళ్లను చించేశారు. అది కాస్తా సిబ్బంది, మీడియా కంట పడడంతో కవర్ చేసే ప్రయత్నం చేశారు. ఫైళ్లను ఎందుకు చించేస్తున్నారని ప్రశ్నిస్తే బీరువాలో పెట్టిన ఫైళ్లను ఎలుకలు కొడుతున్నాయని, అందుకే చించేస్తున్నామని, కొన్నింటిని తరలిస్తున్నామని పొంతనలేని సమాధానాలు చెప్పారు. గొర్రెల పంపిణీ వ్యవహారంలో కోట్ల రూపాయల అవినీతి జరిగిందని గతంలో ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే కొత్త ప్రభుత్వంలో వాటిపై విచారణ జరిపి ఫైళ్లను బయటకు తీస్తే.. అవినీతి బాగోతం బయటపడుతుందనే ఫైళ్లను చించేశారనే ఆరోపణలున్నాయి.

### విద్యాశాఖలోనూ ఫైళ్లు మాయం

విద్యాశాఖలోనూ కీలక ఫైళ్లను మాయం చేసే ప్రయత్నం జరిగింది. బషీర్‌బాగ్‌లోని విద్యా పరిశోధన శిక్షణా సంస్థ ఆఫీస్‌లో ఉద్యోగులే ఫైళ్లు, సామగ్రిని తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. ఓ ఉద్యోగి సమాచారంతో మీడియా అక్కడకు చేరుకోగా వాళ్లు కాస్తా పరారయ్యారు. గతంలో ఇదే బిల్డింగ్‌లో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆఫీసు ఉండడం గమనార్హం. ఉద్యోగులే సామగ్రిని తరలించడం, మీడియా అడగడంతో అక్కడి నుంచి పారిపోవడం తీవ్ర అనుమానాలకు తావిచ్చింది.

## శ్రీ సిద్ధి వినాయక స్వామి హుండీ ఆదాయం 43,920



మధిర జనవరి 12 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో మెయిన్ రోడ్ లో గల శ్రీ సిద్ధి వినాయక స్వామి దేవాలయం నందు ఈరోజు దేవాదాయశాఖ పరిశీలకులు ఖమ్మం విభాగము వారు శ్రీమతి ఆర్ సమతా పర్యవేక్షణలో హుండి విప్పడం జరిగింది హుండీలోని ఆదాయం రూపాయలు4392౹౦00వచ్చింది. ఈ యొక్క ఆదాయ సెప్టెంబర్ %శీ% జనవరి 12మధ్యలో వచ్చిన ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారి. తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహణ అధికారి సిహెచ్ రామకోటేశ్వరరావు ఆలయ అర్చకులు హరి రవి శాస్త్రి మరియు దేవస్థానం సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## బ్లడ్ ఆర్గనైజర్ రహీమ్ కు ఘనంగా సన్మానం



మంచిర్యాల టౌన్, జనవరి 12, ప్రజాపాలన: బ్లడ్ ఆర్గనైజర్ రహీమ్ కు జిల్లా జాయింట్ కలెక్టర్ మోతిలాల్ చే శుక్రవారం ఘనంగా సన్మానం నిర్వహించారు. జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి బొబ్బిలి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో 161వ స్వామి వివేకానంద జయంతి జాతీయ యువజన ఉత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని సైన్స్ సెంటర్లో ఘనంగా యువ దినోత్సవం నిర్వహించారు. అనంతరం రక్తదాన శిబిరాలు, పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రేమ్ కుమార్ సింఘ్, మల్యాల శ్రీపతి, సందేశ్ గుప్తా జ్ఞాపికలు ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దుర్గాప్రసాద్, జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి పురుషోత్తం యువతరం తిరుపతి పలు యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హెూమియో పతి మందులతో మెరుగైన ఆరోగ్యం



మంచిర్యాల టౌన్, జనవరి 12, ప్రజాపాలన : హెూమియో పతి మందులతో దీర్ఘ కాలిక వ్యాధులు నయమవుతాయని, మెరుగైన ఆరోగ్యం సిద్ధిస్తుందని మంచిర్యాల డాక్టర్ కేర్ హెూమియోపతి వైద్యుడు పి. మల్లేష్ పేర్కొన్నారు. శుక్ర వారం జిల్లా కేంద్రం లోని రెడ్డి కాలనీ లో గల పోచమ్మ గుడి ఆవరణలో డాక్టర్ కేర్ హెూమియోపతి ఆధ్వర్యంలో ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సంజీవ్ మాట్లాడుతూ ఆరోగ్యంపై ప్రతీ ఒక్కరు శ్రద్ధ వహించాలన్నారు. హెూమియోపతి వైద్యంలో అన్ని రకాల వ్యాధులకు చికిత్స ఉ ంటుందన్నారు. ఐబీ లోని ఆసుపత్రి ను సంధ్శించాలన్నారు. ప్రస్తుత కరోనా వ్యాప్తి కి ఈ మందులు ఎంతగానో ఉపకరిస్తాయని చెప్పారు. వార్డులో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన హెూమియోపతి యాజమాన్యాన్ని వైద్యులు, సిబ్బందిని ప్రత్యేకంగా అభిందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోడ ధర్మేందర్,వార్డు ప్రజలు,నాయకులు, ముల్కల్ల కిషోర్ ,గీత, తదితరులు పాల్గొన్నారు.

## యువత వివేకానందను స్ఫూర్తిగా తీసుకోవాలి: జెడ్పిటిసి నాగేశ్వర్ రావు



ఆసిఫాబాద్ జిల్లా జనవరి 12 (ప్రజాపాలన, ప్రతినిధి) : యువత వివేకానంద స్వామి ని.స్ఫూర్తిగా తీసుకొని, అతని అడుగుజాడలలో నడవాలని, బిఅర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి, జెడ్పీటీసీ ల ఫోరం జిల్లా అధ్యక్షులు, అరిగేల నాగేశ్వర్ రావు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపీపీ మల్లికార్జున్ తో కలిసి వివేకానంద స్వామి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ముందుగా వివేకానంద స్వామి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు బుసి బీమేష్, పెద్దపల్లి శ్రీనివాస్, పాలెపు సతీష్, తిరుపతి, నాయకులు ప్రసాద్ గౌడ్, శంకర్. శరిఫోధిన్, తదితులున్నారు.

# న్యాయవాదుల పట్ల పోలీసుల దురుసు ప్రవర్తన మార్చుకోవాలి..

## లేకపోతే ఉద్యమిస్తాం : న్యాయవాది క్రాంతి కుమార్ బందెల




హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): వృత్తిరీత్యా తమ క్లైంట్లను కలవడానికి పోలీస్ స్టేషన్లకు వచ్చే న్యాయవాదుల పట్ల పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ వారిని బెదిరిస్తూ అవమానాలకు గురి చేస్తున్నారని ఇండియన్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు, సుప్రీం కోర్టు న్యాయవాది క్రాంతి కుమార్ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలీసుల చర్యలను న్యాయవాదుల సమాజం ఎన్నడూ సహించబోదని, ఈ సందర్భంగా కొన్ని రోజుల క్రితం ముషీరాబాద్ నియోజక వర్గంలోని ఒక పోలీస్ స్టేషన్ లో ఒక సివిల్ కేసు విషయంలో న్యాయవాది తో అసభ్య పదజాలం ఉపయోగించిన ఘటనను ఉదాహరించారు. ఇలాంటి ఘటనలు కోకొల్లలుగా జరుగుతున్నాయని, న్యాయవాదులంటే అంత చులకననా అని ప్రశ్నించారు. వెంటనే ఉన్నతాధికారులు తమ కిందిస్థాయి పోలీస్ స్టేషన్ల లోని అధికారులకు సూచనలు చేసి పోలీస్ స్టేషన్లకు వచ్చే న్యాయవాదుల పట్ల మర్యాదగా ప్రవర్తించేలా చూడాలన్నారు. న్యాయవాదులందరం మా స్వలాభానికి కాకుండా జ్యుడీషియరీ వ్యవస్థకు కట్టుబడి తమ వృత్తి చేస్తున్నామని, న్యాయ వ్యవస్థకు లోబడి న్యాయవాదుల హక్కులను కాపాడడానికి కృషి చేయాలని న్యాయవాది క్రాంతి కుమార్ బందెల విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు పాల్గొని వెంటనే పై స్థాయి అధికారులు దిద్దుబాటు చర్యలు చేపట్టాలని, న్యాయవాదుల పట్ల వారి వృత్తి రీత్యా రాజ్యాంగం లోని, జ్యుడీషియరీ విధానంలోని నియమ నిబంధనలను అనుసరిస్తూ న్యాయవాదులకు తగిన మర్యాదని ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. గతంలో జరిగిన అనేకమైన సంఘటనలను దృష్టిలో పెట్టుకొని పోలీసులు తమ దురుసు ప్రవర్తనను మార్చుకోవాలని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా గతంలో పోలీసుల అత్యుత్సాహం, దురుసు ప్రవర్తనకు గురైన బాధితుడే అని గుర్తు పెట్టుకోవాలని, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీ హనుమంతరావు పోలీసుల ప్రవర్తనకు వ్యతిరేకంగా గతంలో చేసిన వ్యాఖ్యలను దృష్టిలో ఉంచుకొని ఇప్పటికైనా చిత్తశుద్ధితో పోలీసు శాఖకు తమ వంతుగా హెచ్చరికలు జారీ చేయాలని తెలిపారు. లేకపోతే రానున్న రోజులలో న్యాయవాదులం రాష్ట్రవ్యాప్తంగా పెద్ద స్థాయిలో ఉద్యమిస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి, పోలీస్ శాఖకు హెచ్చరించారు.

## ప్రజాపాలన కథనానికి స్పందన



మంచిర్యాల టౌన్, జనవరి 12, ప్రజాపాలన : ప్రజాపాలన కథనానికి స్పందన క్యాతన్ పల్లి మున్సిపాలిటీ 7 వ వార్డు గద్దెరాగడి వాసులు సమస్యలతో సతమతమవుతున్నారు. కొత్త మున్సిపాలిటీ ఏర్పడిన మౌలిక నదుపాయాలు కరువయ్యాయి. ప్రధానంగా డ్రైనేజీ, త్రాగునీరు, రోడ్లు, పారిశుధ్యం తదితర సమస్యలతో కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారని ఇండ్ల మధ్యనే మురుగు అని ఈ నెల 9 వ తేదీన ప్రచూరితమైన కథనానికి స్పందించిన క్యాతన్ పల్లి మున్సిపాలిటీ సిబ్బంది విధుల్లో నిమగ్నమయ్యారు. సపాయి కార్మికులు మురికి కాలువలలోని చెత్త, చెదారాన్ని, పిచ్చి మొక్కలను తొలగించే పనిలో పడ్డారు. చేసే పనులను తూతూ మంత్రంగా కాకుండా శాశ్వతంగా పరిష్కరించే విధంగా ధ్వంసమైన మురికి కాలువలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించి, కావలసిన నిధులను కేటాయించి వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని కోరుతున్నారు. తాత్కాలిక పనుల చెప్పట్టిన మున్సిపాలిటీ అధికారులను సిబ్బందిని అభినందించారు.

## స్వామి వివేకానంద చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించాలి

### కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్




కుత్బుల్లాపూర్, జనవరి 12, ( ప్రజాపాలన ) : స్వామి వివేకానంద చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. స్వామి వివేకానంద 161వ జయంతి సందర్భంగా శుక్రవారం రంగారెడ్డి నగర్ డివిజన్ గాంధీనగర్ లో స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ అధ్యక్షులు జల్దా లక్ష్మీ నాథ్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వామి వివేకానంద 161వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్, స్థానిక కార్పొరేటర్ బి విజయ శేఖర్ గౌడ్, బాలానగర్ ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా హాజరై ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్ళులర్పించారు. అనంతరం ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వామి వివేకానందుని ఆదర్శంగా తీసుకుని యువత ముందుకెళ్ళాలన్నారు. బలమే జీవితం బలహీనతయే మరణం అంటూ లాంటి ఎన్నో సూక్తులు యువతను బలహీనతను అధిగమిస్తూ నిత్యం మానసికంగా దృఢత్వంగా తయారయ్యేందుకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ప్రతి ఒక్కరూ ఈ రక్తదాన శిబిరంలో 125 మంది పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, సీనియర్ నాయకులు ఓంకార్ రెడ్డి, కాపా సుబ్బారెడ్డి, భాస్కర్ రెడ్డి, కార్తీక్ గౌడ్, సత్యనారాయణ, ఆనంద్, కుత్బుల్లాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి,లయన్స్ క్లబ్ ప్రతినిధులు పీవీ.రాజన్, యువజన సంఘం నాయకులు రంగా సాయి గౌడ్, సత్యనారాయణ, తిమ్మయ్య, శ్రీనివాస్, రాజి రెడ్డి, నీలగిరి, ఎల్లయ్య, నాగరాజు,చోటు, అలావుద్దీన్, రమ్మి గౌడ్, రామ చందర్,చిన్న, ఆంజనేయులు, శ్రీను,శ్రీకాంత్, కిరణ్,సందీప్,ఆనంద్, సాయి , తదితరులు పాల్గొన్నారు.

## అరవ రోజు కు చేరిన ఎమ్మెల్యే కృతజ్ఞత యాత్ర



కుత్బుల్లాపూర్, జనవరి 12, ( ప్రజాపాలన ) : ప్రజలు అందించిన విజయంతో రెట్టింపు ఉత్సాహంతో రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేపడుతామని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు.. కృతజ్ఞత యాత్రలో భాగంగా శుక్రవారం అరవ రోజు సూరారం డివిజన్ పరిధిలోని లక్ష్మీ నగర్, అయ్యప్ప సొసైటీ, సూరారం విలేజ్, విశ్వకర్మ కాలనీలలో ఆయన పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎన్నికల్లో తనను అఖండ మేజార్టీతో గెలిపించిన కుత్బుల్లాపూర్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో గెలిచింది నేను మాత్రమే కాదని, అభివృద్ధిని కోరుకునే మనందరం గెలిచామన్నారు. మీ ఇంట్లో బిడ్డగా భావించి తనను గెలిపించిన కుత్బుల్లాపూర్ ప్రజానీకానికి కృతజ్ఞతలు తెలిపెందుకు కృతజ్ఞత యాత్ర చేపట్టామన్నారు. కృతజ్ఞత యాత్ర లో ఎమ్మెల్యే కేపీ వివేకానంద కి ఆయా కాలనీలవాసులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, జనరల్ సెక్రెటరీ సిద్ధిక్, నాయకులు బషీరుద్దీన్, మన్నే బాలేష్, సాయి గౌడ్ , విశ్వకర్మ కాలనీ వాసులు అధ్యక్షులు కే శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు సదానందం, ఈ.నరసింహ, జీవన్ రెడ్డి, సందీప్, లతా, భారతి , వారాల నవీన్, నరసింహ, సురేష్, గోపాల్, నరసింహ, రాజేశ్వరరావు, శ్రీనివాస్ రెడ్డి, సదానందం, జీవన్ రెడ్డి, నరసింహ, ఆసియా బేగం , అయ్యప్ప సొసైటీ అధ్యక్షులు కె. జంగా రెడ్డి,ఉపాధ్యక్షులు జి. రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మునీశ్వరరావు, ఎం. శివకుమార్, హనుమంతరావు, చాణక్య, రామచంద్రరావు, హేమంత్ రెడ్డి, క్రిస్టోఫర్, నాగార్జున్, రుక్మంగాడ రావు, నరేందర్ రెడ్డి , రాఘవరెడ్డి, అమృత రెడ్డి, శంకర్ రావు, వెంకటేశ్వరరావు, గాంధీ చౌదరి, కార్తీక్ రెడ్డి, సాంబశివరావు, యాదిరెడ్డి, వారాల రాజు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠకులకు పుస్తకాలను అందుబాటులో ఉంచాలి: జిల్లా కలెక్టర్ హేమంత్ బొర్కడే



అసిఫాబాద్ జిల్లా జనవరి 12 (ప్రజాపాలన,ప్రతినిధి) : జిల్లా కేంద్రంలో నూతనంగా చేపట్టిన జిల్లా గ్రంథాలయ భవన నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని, పాఠకులకు, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు అవసరమైన అన్ని పుస్తకాలను అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్మితమవుతున్న జిల్లా గ్రంథాలయ భవన నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం జిల్లా కేంద్రంలోని శాఖ గ్రంథాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయ నూతన భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. శాఖా గ్రంథాలయాలలో పాఠకులకు అవసరమైన పుస్తకాలతో పాటు పోటీ పరీక్షలకు సర్నార్ధమయ్యే అభ్యర్థులకు అవసరమైన పుస్తకాలను అందుబాటులో ఉంచాలని, అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ కార్యదర్శి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ కౌన్సిలర్ కిషన్ రావు జన్మదిన వేడుకలు



కుత్బుల్లాపూర్, జనవరి 12, (ప్రజా పాలన) : మాజీ కౌన్సిలర్ కిషన్ రావు జన్మదినం సందర్భంగా శుక్రవారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ని కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపి వివేకానంద్ కిషన్ రావు ని శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్ముందు ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## భారత దేశాన్ని అన్నీ రంగాలలో ముందుకు తీసుకెళ్లిన ఘనత ఇందిరా గాంధీ



కుత్బుల్లాపూర్, జనవరి 12, (ప్రజాపాలన) : భారత దేశాన్ని అన్నీ రంగాలలో ముందుకు తీసుకువెళ్లిన ఘనత ఇందిరా గాంధీ కే దక్కుతుందని శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి లు అన్నారు. శుక్రవారం జగద్గిరిగుట్ట లోని ఇందిరా గాంధీ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో వారితో పాటు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి లు ముఖ్య అతిథులుగా పాల్గొని ఆవిష్కరించారు. అనంతరం ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళులర్పించారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి భూపతిరెడ్డి మాట్లాడుతూ భారత దేశ మొట్టమొదటి మహిళా ప్రధాని, ఉక్కు మహిళ ఇందిరా గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించే అదృష్టం కలిగినందుకు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం పేద ప్రజల ఆశాజ్యోతి,కార్మిక నాయకులు స్వర్గీయ పి.జనార్ధన్ రెడ్డి జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట డివిజన్ అధ్యక్షులు భరత్ గౌడ్,జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అరుణ్ రెడ్డి, నరేందర్, శ్రీనివాస్ చారి, యువరాజ్, లక్ష్మణ్, రవీందర్, హేమావతి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

శనివారం 13, జనవరి 2024

# మోడీకి గెలుపు శాశ్వతం కాదు

నరేంద్ర మోడీ 2014లో ప్రధాని అయినప్పటి నుంచి, ప్రధానంగా 2019లో రెండోసారి గెలిచినప్పటి నుంచి, భారత ప్రజాస్వామ్య వ్యవస్థపైన ఒత్తిడి ఎక్కువైంది. మోడీ ప్రభుత్వం ఎన్నికల పర్యవేక్షణ వ్యవస్థను బలహీనపరిచింది. తనకు అనుకూలంగా తీర్పులు ఇచ్చే విధం గా న్యాయమూర్తులను సుముఖం చేసుకున్నది. చట్టాన్ని అమలు చేసే సంస్థలను ప్రత్యర్థులపైన ప్రయోగించడం నేర్చుకొని భారత మీడియా వ్యవస్థపైన అదుపు సాధించింది. గత సంవత్సర కాలంలోనే ప్రధాని పైన ఏదో సరదాగా జోక్ చేసినందుకు ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీకి రెండేళ్ళ జైలు శిక్ష విధించి, పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయించింది. కుయుక్తులలో నిష్ణాతుడైన బడా పారిశ్రామికవేత్త అదానీ చేత అంతవరకూ స్వతంత్రంగా వ్యవహరిస్తున్న ఎన్డిటివి ఛానల్‌ని కొనుగోలు చేయించింది. ప్రభుత్వాన్ని విమర్శించే పోస్టింగులను సోషల్ మీడియా నుంచి తొలగించేందుకు నిఘా సంఘాన్ని నియమించింది. ఢిల్లీ, ముంబైలో బిబిసి కార్యాలయాలపై చట్టాలను అమలు చేసే సంస్థల చేత దాడులు చేయించింది. మోడీని విమర్శిస్తూ డాక్యుమెంటరీ నిర్మించి ప్రదర్శించినందుకు బిబిసిపైన కక్ష తీసుకోవడానికే దాడులు జరిపింది. వీటన్నింటికీ అధికారంలో ఉండడం వల్ల మోడీ శక్తి పెరిగింది. ఎన్నికలలో విజయాలను ప్రత్యర్థుల నోళ్ళు మూయించేందుకు వినియోగించుకోవడంలో భారతీయ జనతా పార్టీ ప్రావీణ్యం సంపాదించి, 2024 లో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో కూడా గెలుపు ప్రతిపక్షాలకు అసాధ్యమయ్యే విధంగా పావులు కదిపుతోంది. అయితే భారత ప్రజాస్వామ్యానికి ప్రాణభిక్ష పెట్టే ఓటు ఏమి చేస్తుందోనని ప్రజలు నేడు ఎదురు చూస్తున్నారు. గుజరాత్‌లో 2002లో ముస్లింలపైన జరిగిన దాడులను ప్రోత్సహించారన్న అభిప్రాయంతో నరేంద్ర మోడీ అమెరికాలో అడుగు పెట్టడాన్ని 2005లో నిషేధించారు. కానీ ఇప్పుడాయన అమెరికాలో అత్యంత విలువైన అతిథి. భారత ప్రజాస్వామ్యంలో ప్రస్తుతం నెలకొన్న సంక్షోభాన్ని అర్థం చేసుకోవాలంటే బిజెపి, ఆర్ఎస్ఎస్ గురించి తెలుసుకోవాలి. ఒకప్పుడు గాంధీ నాయకత్వంలో దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా కుదురుకున్న రాజకీయ పార్టీ బిజెపి,దాని వెనుక దన్నుగా సిద్ధాంత బలం కలిగిన ఆర్ఎస్ఎస్ ఉంది. కాంగ్రెస్ ఉదారవాద లౌకిక వ్యవస్థను కోరుకుంటే ఆర్ఎస్ఎస్ హిందూ మతవాదాన్ని అనుసరించే భారత దేశాన్ని అపేక్షిస్తున్నది. హిందువుల కోసం, హిందువులు పాలించే హిందూ రాష్ట్ర కావాలనేది ఆర్ఎస్ఎస్ అభిప్రాయం. ప్రధాని అయిన తర్వాత మోడీకి మౌలికమైన సవాల్ కట్టెదుట నిలిచింది. మధ్యే మార్గంగా ప్రభుత్వం వ్యవహరించే విధంగా పరిమితులు ఉన్నప్పుడు తన హిందుత్వ అజెండాను ఎట్లా అమలు చేయాలన్నదే ప్రశ్న. ఆ పరిమితులను తొలగించడం ఒక్కటే మార్గం. అయితే ఆయన ఎంచుకున్న వ్యూహం భారత ప్రజాస్వామ్య హృదయాన్ని గాయపరుస్తుంది. భారత లౌకిక వాదాన్నీ, ప్రజాస్వామ్యాన్ని మోడీ కాలరాశారు. మోడీ ఇండియాలో ఏమి చేశారో అర్థం చేసుకోవాలంటే రెండు అజెండాలను కలిపి అమలు జరిపితే ఏమి అవుతుందో ఊహిస్తే చాలు. వాటిలో మొదటి అజెండా ప్రధాన మంత్రిగా హిందుత్వ సిద్ధాంతాన్ని ప్రచారం చేసి హిందువుల సమాజాన్నీ, ఓటర్లనూ విభజించడం. రెండవది న్యాయవ్యవస్థ, పర్యవేక్షక సంస్థలు, స్వేచ్ఛాయుతమైన మీడియా, ప్రతిపక్షాలను బలహీనపరిచే విధంగా తన చేతుల్లో సర్వశక్తులనూ కేంద్రీకృతం చేసుకోవడం. ఈ రెండింటిలో ఒక అజెండా మరో అజెండాకు శక్తి ప్రసాదిస్తుంది. హిందువులలో ఎంత మంది తన హిందుత్వ వాదాన్ని ఆమోదిస్తారో మోడీ ప్రాబల్యం అంతగా పెరుగుతుంది. ఫలితంగా న్యాయమూర్తులపైనా, ఉన్నతాధికారులపైనా, విలేఖరులపైన యథేచ్ఛగా దాడులు కొనసాగడానికి అవసరమైన శక్తిసామర్థ్యాలు సమకూరుతాయి. ప్రభుత్వాధికారాలనూ, మీడియాను తన గుప్పెటలో ఎంత గట్టిగా బంధిస్తే అంత తేలికగా హిందుత్వ వాదనను ప్రచారం చేయవచ్చు. ఈ అజెండాల అమలు ఫలితంగా ప్రభుత్వాలు మధ్యస్థంగా వ్యవహరించాలనే నియమం నీరుగారిపోతుంది. అధికార పార్టీకి అనుకూలమైన వ్యవస్థలో ఎన్నికలు జరుగుతూ ఉంటాయి. దీనితో అధికార పార్టీ గెలుస్తూ ప్రతిపక్షం నిర్వీర్యం అవుతూ వస్తుంది. మోడీ ఎదుగుదలకు ముందు బిజెపి ఎన్నికల విజయాలు పరిమితమైనవి. సమాజంలో సంపన్నులూ, కాషాయ పార్టీ ఆర్థిక విధానాలనూ, సామాజిక ధోరణులనూ సమర్థించేవారు మాత్రమే బిజెపికి ఓటు చేసేవారు.విద్యా సంస్థలలోనూ, ప్రభుత్వ ఉద్యోగాలలోనూ రిజర్వేషన్లు అమలు చేసి చారిత్రకంగా పీడనకు గురైన వర్గాల సంక్షేమం కోసం కొనసాగుతున్న ప్రయత్నాలను సహించని అగ్రవర్ణాల వారిలో కొందరు బిజెపి సమర్థకులలో ఉన్నారు. కుల వ్యవస్థను రూపుమాపడానికి జరిగే ప్రయత్నాలనూ, రిజర్వేషన్లనూ బిజెపి వ్యతిరేకిస్తుంది. మోడీ హయాంలో బిజెపి పేద, నిమ్న వర్గాల హిందువులలో కొంతవరకూ వేళ్ళూనింది. కానీ దాని అసలు పునాది అయిన అగ్రవర్ణాలను వదులుకోలేదు. 2019 నాటికి పేద హిందువులు కూడా సంపన్న హిందువులతో పాటు బిజెపికి ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారు. మోడీ అధికారంలోకి వచ్చిన అనంతరం హిందుత్వ భావజాలాన్ని వ్యాప్తి చేయడంలో సాధించిన విజయం కీలకమైనది. ఇవి కాక ఇతర విషయాలు కూడా ముఖ్యమైనవి ఉన్నాయి. మోడీ, రాష్ట్ర స్థాయి బిజెపి నాయకులు హిందుత్వ సిద్ధాంతాన్ని తమ ఉపన్యాసాలలో పదేపదే ఉటంకిస్తున్నారు. ముస్లింల హక్కులకు కావాలనే భంగం కలిగిస్తున్నారు. పొరుగున ఉన్న ముస్లింలు ఏమి చేస్తారోనన్న ఆందోళన హిందువులలో పెరిగే విధంగా మాట్లాడటం, చేయడం బిజెపి నాయకుల వ్యూహం. ఇంత వరకూ బిజెపి సాధించిన విజయాలు భావజాలానికి సంబంధించినవే. పౌరసత్వ సవరణ చట్టం, కశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తిని తొలగించే చట్టం, పాఠ్యాంశాలలో భారత చరిత్రలో ముస్లింల పాత్రను తగ్గించడం లేదా ఎత్తివేయడం లాంటివి అన్నీ బిజెపి సైద్ధాంతిక పోకడలకు నిదర్శనాలు. జమ్మూ-కశ్మీర్ ఒక్కటే ముస్లింలు మెజారిటీ ఉన్న రాష్ట్రం. పాకిస్తాన్‌తో వివాదం ఉన్న రాష్ట్రం కూడా అదే. 2019లో మోడీ రద్దు చేసే వరకూ జమ్మూ-కశ్మీర్‌కి ప్రత్యేక ప్రతిపత్తి ఉండేది. వాస్తవానికి హిందువులలో విభేదాల పరిష్కారం చేయడం కంటే కూడా ప్రధానమైనది ముస్లింలతో హిందువులకు ఉన్న విభేదాలనే విషయాన్ని ప్రచారం చేయడంలో బిజెపి రాజ్యశక్తిని వినియోగించింది. ఇటువంటి ప్రచారానికి లవ్ జిహాద్ ఒక ఉదాహరణ. హిందువుల అమ్మాయిలను ప్రేమ పేరుతో వంచించి, పెళ్ళి చేసుకొని వారిని ఇస్లాంలోకి మార్చడం ద్వారా దేశంలో మెజారిటీగా ఉన్న హిందువులను మైనారిటీలుగా మార్చాలనే కుట్ర లవ్ జిహాద్ అని ప్రచారం. ఈ కారణంగా కొందరు ముస్లిం యువకులను అరెస్టు చేశారు.

సామాజిక దృక్పథంతో మీరు రాసే రచనలు
editor. prajapalana@gmail.com
మెయిల్ కు పంపించినచో ప్రజా పాలన
దినపత్రికలో ప్రచురించబడును

# విద్యార్థుల పార్లమెంట్ మార్చ్ ఎందుకు ?


భారతదేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఉన్నత విద్యపై దాడి ప్రమాదకరమైన స్థాయిలోకి చేరుకుంది. ఆర్ఎస్ఎస్ మద్దతుతో దేశ విద్యారంగాన్ని విచ్ఛిన్నం చేసే కుట్రలు పన్నుతున్నారు. దేశ విద్యారంగాన్ని కషాయీకరణ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. దేశంలో వందేళ్ళ ఉత్సవాలకు సిద్ధమవుతున్న ఫాసిస్టు ఆర్ఎస్ఎస్ మన విద్యారంగంలో ప్రజాస్వామ్య, లౌకిక, ప్రగతిశీల విలువలపై సంఘ పరివార్ శక్తులు మరింత దాడికి పూనుకునే ప్లాన్ చేస్తోంది. జనవరి 12న దేశంలో 16 విద్యార్థి సంఘాలు మొదటి సారిగా 'యునైటెడ్ స్టూడెంట్స్ ఆఫ్ ఇండియా' పేరుతో 'మార్చ్ టూ పార్లమెంట్'కు పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యారంగ వ్యతిరేక చర్యలకు నిరసనగా వేలాది మంది విద్యార్థులు ఢిల్లీ వీధుల్లో ఈ కార్యక్రమానికి పూనుకున్నారు. భారత దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఉన్నత విద్యపై దాడి ప్రమాదకరమైన స్థాయికి చేరుకుంది. ఆర్ఎస్ఎస్ మద్దతుతో దేశ విద్యారంగాన్ని విచ్ఛిన్నం చేసే కుట్రలు పన్నుతున్నారు. దేశ విద్యారంగాన్ని కషాయీకరణ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. చివరకు పాఠ్యపుస్తకాల నుండి 'ఇండియా' అనే పేరును తొలగించే ప్రయత్నం ప్రారంభించారు. దేశంలో వందేళ్ళ ఉత్సవాలకు సిద్ధమవుతున్న ఫాసిస్టు ఆర్ఎస్ఎస్ మన విద్యారంగంలో ప్రజాస్వామ్య, లౌకిక, ప్రగతిశీల విలువలపై సంఘ పరివార్ శక్తులు మరింత దాడికి పూనుకునే ప్లాన్ చేస్తోంది. **ఎన్ఇపి రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం**: మన దేశంలో విద్యా హక్కును రాజ్యాంగంలోనే పొందుపర్చారు. బిజెపి నూతన విద్యా విధానాన్ని (ఎన్.ఇ.పి) అమలు చేస్తూ రాజ్యాంగం కల్పించిన హక్కును కబళిస్తోంది. అందరికీ విద్య అందాలనే లక్ష్యంతో రాజ్యాంగ సవరణ చేసి మరీ చట్టం చేస్తే (విద్యాహక్కు చట్టం-2009) మోడీ ప్రభుత్వం ఉమ్మడి జాబితాలో ఉన్న విద్యను కనీసం రాష్ట్రాలతో సంప్రదించకుండా పార్లమెంట్‌లో చట్టం చేసింది. రాష్ట్రాలకు సమాఖ్య హక్కులను కూడా లేకుండా నియంతృత్వ శాసనాలు చేసింది. ఎన్.ఇ.పి వలన పాఠశాలలు విలీనం, మూసివేత, దూర ప్రాంత హైస్కూళ్లకు వెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడి డ్రాపవుట్లు పెరిగి విలువలు లేని శ్రామికులుగా బాలలు మారతారు. కేవలం పాఠశాల విద్య మాత్రమే కాదు. సిలబస్ రూపకల్పన, పరీక్షల విధానం, శిక్షణా కార్యక్రమాలను నూతన విద్యా విధానం రూపంలో కేంద్రం రాష్ట్రాల నుండి గుంజుకుంటున్నది. ఎన్.ఇ.పి వలన ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత విద్య వరకు విద్య కేంద్రీకరణ చేసే సంస్కరణలను బిజెపి ఈ విద్యా విధానంతో తీసుకుని వస్తున్నది. పాఠశాల విద్యలో 3,4,5 తరగతుల విలీనం, సిబిఎస్ఇ సిలబస్ ప్రవేశ పెట్టడం, ఎన్.జి.వో ధార్మిక సంస్థలను అనుమతించడం, వాలంటీర్లను నియమించడం, హిందీ, సంస్కృతంను బలవంతంగా రుద్దడం, మల్టీ ఎగ్జిట్స్ పేరుతో పాఠశాల స్థాయి నుండి వృత్తి విద్య కోర్సులు, సిబిసిఎస్ అమలు, యూనివర్శిటీల వికేంద్రీకరణ, విదేశీ యూనివర్శిటీలకు ఆహ్వానం లాంటి సంస్కరణలు వలన మన దేశ విద్యారంగం ప్రభుత్వ బాధ్యత నుండి ప్రైవేటు, కార్పొరేట్ శక్తులకు బదలాయింపు చేసే కుట్రలు




చేస్తూ బిజెపి విద్యను కార్పొరేటీకరిస్తున్నది. రాజ్యాంగ మౌళిక విలువలైన ప్రజాస్వామ్యం, లౌకిక వాదం, సమానత్వం, సాంస్కృతిక, భాషా వైవిధ్యం లాంటి వాటిని ఎన్.ఇ.పి విస్మరిస్తున్నది. విశ్వవిద్యాలయాలలో మహిళల రక్షణకు కమిటీలు, సుప్రీంకోర్టు మార్గదర్శకాలు, విద్యార్థి సంఘాల ఎన్నికలు, నిధుల కేటాయింపుల గురించి స్పష్టత లేకుండా దేశ విద్యా వ్యవస్థను విదేశీ, కార్పొరేట్ శక్తులకు బిజెపి అప్పజెప్పే కుట్రలు చేస్తున్నది. మూఢ విశ్వాసాలు, మత భావాలను ముఖ్యంగా మనువాద భావజాలాన్ని రుద్దేలా ఉన్నది. ప్రస్తుతం మాతృభాషతో పాటు ఇంగ్లీష్, హిందీ భాషలు అమలవుతున్నాయి. కానీ ఎన్ఇపిలో సంస్కృతం, హిందీని బలవంతంగా అమలు చేసే ప్రమాదమున్నది. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందిన ఆధునిక యుగంలో సంస్కృతం, హిందీ భాషలను నేర్చుకుని విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడతారా? అనే అనుమానాలు కూడా ఉన్నాయి. విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వాన్ని ప్రోత్సహించకుండా యంత్రాలుగా తయారు చేసే విద్యావిధానాన్ని ఆర్ఎస్ఎస్ కనుసన్నలలో బిజెపి రూపొందించింది. ఇప్పటికే నూతన విద్యావిధానం అమలు చేస్తున్న రాష్ట్రాలలో అనుభవాలు కూడా చూస్తున్నాము. ఆంధ్రప్రదేశ్‌లో ఈ విద్యా సంవత్సరం 3 లక్షల 80 వేల మంది విద్యార్థులు డ్రాపవుటయి పాఠశాలకు దూరంగా ఉన్నారంటే ఎంతటి ప్రమాదం పొంచి వున్నదో మనం అర్థం చేసుకో వచ్చు.విశ్వవిద్యాలయాల బయట ఉన్న ప్రతి కళాశాల స్వయంప్రతిపత్తి గల కళాశాలగా మారాలనేటటువంటి వ్యవస్థాగత విషయాలు అనేకం ఈ విధానంలో ఉన్నాయి. 1986లో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన జాతీయ విద్యావిధానంలో కాంగ్రెస్ ప్రభుత్వ అసలు ఎజెండా అయిన విద్యా వ్యాపారీకరణ మాత్రం బేషుగ్గా అమలు జరిగింది.

1986 విధానం మాదిరిగానే ప్రస్తుత నూతన విధానంలో కూడా కొన్ని అనుకూల విషయాలతో పాటు పాలకుల ప్రధాన ఎజెండా కూడా ఉన్నది. ప్రధానంగా బిజెపి మతోన్మాదాన్ని, హిందుత్వ భావజాలాన్ని విద్యార్థుల మెదళ్లల్లోకి చొప్పించాలనుకుంటున్నది. తిరోగమన దిశలో నూతన జాతీయ విద్యావిధానాన్ని మోడీ ప్రభుత్వం రూపొందించింది. ఇది విద్య ప్రైవేటీకరణ, వ్యాపారీకరణ, కార్పొరేటీకరణ కోసమే. ఇది పేద విద్యార్థులు, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు తీవ్ర నష్టం కలిగిస్తుంది. **విద్యారంగంపై కేంద్రం బుల్డోజర్**: బిజెపి 2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుండి చరిత్రను మార్చే చర్యలు ప్రారంభించింది. యుజిసి, ఎఐసిటిఇ తోపాటు ప్రతిష్టాత్మకమైన కేంద్రీయ విశ్వవిద్యాలయాలకు ఆర్ఎస్ఎస్ భావజాలం ఉన్న వారినే ఛైర్మన్,వీసీలుగా నియమిస్తున్నది. మనువాద భావజాలాన్ని విద్యారంగంలోకి చొప్పిస్తున్నది. అందుకనుగుణంగా సిలబస్ రూపకల్పన చేస్తున్న ది. భగవద్గీతను చదవాలంటూ పాఠ్యాంశాల్లో చేర్చుతున్నది.మహాత్మా గాంధీ, అంబేద్కర్, భగత్ సింగ్ వంటి స్వాతంత్ర్య సమరయోధుల చరిత్రను పాఠ్యాంశాల నుంచి తొలగిస్తున్నది. ఆర్ఎస్ఎస్ నాయకులైన హెడ్గేవార్, వి.డి సావర్కర్ వంటి వారి చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చి విద్యార్థులకు బోధిస్తున్నది. చరిత్రను వక్రీకరిస్తున్నది. గాంధీ జీవితం, ఆయన కృషి, గాంధీ హత్య, ఆర్ఎస్ఎస్ పై నిషేధం లాంటి అంశాలను తొలగించారు. కర్ణాటకలో టిప్పు సుల్తాన్, బసవన్న, పెరియార్ జీవిత చరిత్రలను తొలగించారు. ఎన్సిఇఆర్‌టి డార్విన్ సిద్ధాంతం, మొఘల్ చరిత్రలు లాంటి అంశాలను తొలగిస్తున్నారు. యూనివర్శిటీలలో ప్రశ్నిస్తున్న వారికి నోటీసులు ఇచ్చి బెదిరించడం, ప్రభుత్వ యూనివర్శిటీల ఫీజులు భారీగా పెంచడం చేస్తున్నారు. విద్యను కాషాయీకరించడం, పి.హెచ్.డి విద్యార్థులకు ఫెలోషిప్స్ ఇవ్వకపోవడం, స్కాలర్‌షిప్పులు అందించకుండా నిర్లక్ష్యం చేయడం, మధ్యాహ్న భోజనానికి నిధులు ఇవ్వకపోవడం ప్రధానంగా ప్రభుత్వ విద్యారంగంలోకి ప్రైవేటు, విదేశీ, కార్పొరేట్ శక్తులను ఆహ్వానించి తన భాధ్యత నుండి తప్పుకునే కుట్రలు చేస్తోంది. అణగారిన వర్గాల నుంచి వచ్చిన వారిని వివక్షకు గురిచేస్తున్న చర్యలు తీసుకోకపోవడం, వివక్షను రూపుమాపేందుకు చర్యలు లేకపోవడంతో రోహిత్ వేముల లాంటి వారు ఉన్నత విద్యాసంస్థలలో ఆత్మహత్యలు చేసుకుంటు న్నారు. వివక్షకు వ్యతిరేకంగా 'రోహిత్ యాక్టు' తేవాలని డిమాండ్ చేస్తున్నా కేంద్రం కనీసం పరిగణనలోకి తీసుకోవ డం లేదు. ఐఐటీలు, ఐఐఎంలలో ఆదీవాసీ, గిరిజన, దళితులకు చెందాల్సిన పోస్టు లను భర్తీ చేయకుండా ఖాళీగా పెడు తోంది. ఉన్నత విద్యాసంస్థలలో విద్యార్థినులపై జరుగుతున్న లైంగిక దాడుల నివారణకు పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేయకుండా బిజెపి నిర్లక్ష్యం చేస్తున్నది. మేం అధికారంలోకి వస్తే సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన బిజెపి ప్రభుత్వం ఏర్పడి పదేళ్లయినా ఉద్యోగాలు భర్తీ చేయడం లేదు. నేషనల్ శాంపిల్ సర్వే లెక్కల ప్రకారం నేడు దేశంలో 17 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. మోడీ ప్రభుత్వం రావడానికి ముందు 2013-14లో 4.9 శాతం ఉన్న నిరుద్యోగిత రేటు నేడు 7.28 శాతానికి చేరుకుంది. 75 సంవత్సరాల భారతావనిలో మొదటిసారి నిరుద్యోగిత రేటు ఈ స్థాయిలో పెరిగింది. గ్రామీణ నిరుద్యోగిత రేటు 10.82 శాతం, పట్టణ ప్రాంతాల్లో నిరుద్యోగిత రేటు 8.44 శాతం ఉంది. ఈ ఖాళీలు భర్తీ చేయకుండా బిజెపి అంబానీ, అదానీ సేవలో తరిస్తున్నది. ప్రధానంగా బిజెపి పాలిత రాష్ట్రాలలోనే నిరుద్యోగం ఎక్కువగా ఉంది. మొన్న పార్లమెంటు సమావేశాల్లో 'పొగ బాంబు'లు విసిరి మరీ తమ నిరసన తెలిపిన యువకులు నిరుద్యోగానికి వ్యతిరేకంగాను, రాజ్యాంగ రక్షణకు నినాదాలు చేశారు. అందుకే భారత దేశంలో ఉపాధిని గ్యారెంటీ చేయాలని విద్యార్థి, యువజనులు నిత్యం ఆందోళన చేస్తూనే ఉన్నారు. సంఘ్ పరివార్ దాడులకు వ్యతిరేకంగా దేశంలో విద్యార్థి ఉద్యమాలను నిర్మించాలని లౌకిక, ప్రజాస్వామ్య, ప్రగతిశీల వామపక్ష విద్యార్థి సంఘాలు జనవరి 12న 'సేవ్ ఎడ్యుకేషన్-సేవ్ ఇండియా', 'రిజెక్ట్ ఎన్.ఇ.పి-రిజెక్ట్ బిజెపి' నినాదంతో మార్చ్ టూ పార్లమెంట్ నిర్వహిస్తున్నారు. భవిష్యత్ భారతదేశాన్ని ఈ ఫాసిస్టు మూకల నుండి కాపాడుకునేందుకుగాను ప్రతి ఒక్కరూ పార్లమెంట్ మార్చ్‌కి మద్దతు తెలపాల్సిన అవసరం ఉంది.

# ఇరుగు పొరుగు



ఇప్పటికే సరిహద్దు దేశాలతో భారత ప్రభుత్వానికి సత్సంబంధాలు కొరవడిన నేపథ్యంలో తాజాగా మాల్దీవులతో సరికొత్త వివాదం తలెత్తడం కలవరపరుస్తోంది. హిందూ మహాసముద్రంలో కేవలం ఐదు లక్షల జనాభా కలిగిన ఆ ద్వీప దేశంతో ప్రపంచంలో అతి పెద్ద జనాభా గల ఇండియా వ్యవహరిస్తున్న తీరు చర్చనీయాంశమవుతోంది. మాల్దీవులకు చెందిన ముగ్గురు ఉపమంత్రులు భారత ప్రధాని నరేంద్ర మోడీని టెర్రరిస్ట్ గా, విదూషకుడిగా అభివర్ణిస్తూ ఆయన ఇజ్రాయిల్‌కు తొత్తు అన్న వ్యాఖ్యానాలను తమ వ్యక్తిగత సోషల్ మీడియా అకౌంట్లో పోస్ట్ చేశారు. అవి తీవ్ర అభ్యం తరకరమైన వ్యాఖ్యలనడంలో ఎలాంటి సందేహము లేదు. ప్రతి ఒక్కరూ వాటిని ఖండిస్తారు కూడా! అవి ఆ యా మంత్రుల వ్యక్తిగత వ్యాఖ్యలే తప్ప ప్రభుత్వ వైఖరి కాదు అని మాల్దీవుల అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జు స్పష్టం చేయడమే గాక తదనంతరం ఆ ముగ్గురిని మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేశారు. కాబట్టి ప్రధాని నరేంద్ర మోడీ పట్ల చేసిన వ్యాఖ్యలు వారి వ్యక్తిగతమైనవే తప్ప మాల్దీవుల ప్రభుత్వం లేదా ఆ దేశ ప్రజలందరి అభిప్రాయంగా భావించడానికి ఎంత మాత్రమూ తావులేదు. అయినా మాల్దీవులకు భారత్ నుండి యాత్రికులు ఎవరూ వెళ్లరాదని విమాన సర్వీసులను రద్దు చేయడం వంటి తీవ్రమైన చర్యలు చేపట్టడం పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం వంటివి. మాల్దీవులకు యాత్రికుల ద్వారా లభించేది ప్రధాన ఆదాయం. ప్రపంచ బ్యాంకు గణాంకాల ప్రకారం స్థూల ఆదాయంలో మూడవ వంతు యాత్రికుల నుండే లభిస్తోంది. పర్యాటకుల సంఖ్యలో తొలి రెండు స్థానాల్లో భారత్, రష్యా ఉన్నాయి. అంటే భారత యాత్రికుల నుండి లభించే ఆదాయం మాల్దీవుల ప్రజల జీవనోపాధికి ఎంతగానో తోడ్పడుతోంది. ముగ్గురు వ్యక్తులు తమ సోషల్ మీడియా ఎకౌంట్లలో చేసిన వ్యాఖ్యలకు ఆ దేశంలోని సామాన్య ప్రజానీకం పొట్టకొట్టడం భావ్యం కాదు. ఈ అంశంపై ఇప్పటికే మాల్దీవుల లోని మన రాయబారి ఆ ప్రభుత్వానికి తీవ్ర అభ్యంతరాన్ని తెలియజేశారు. అంతేగాక ఢిల్లీలోని ఆ దేశ రాయబారిని విదేశాంగ శాఖ పిలిపిం చుకొని మందలించిన విషయం అందరికీ తెలిసిందే. మాల్దీవుల సర్కారు కూడా వెంటనే ఆ దుందుడుకు మంత్రులను బర్తరఫ్ చేయడంతో పాటు ఆ వ్యాఖ్యలు ప్రభుత్వానివి కావని స్పష్టం చేయడం దిద్దుబాటు చర్యల్లో ముఖ్యమైన అంశం. ఈ నేపథ్యంలో మాల్దీవులకు వెళ్లే భారత యాత్రికులను నిరుత్సాహపర్చడం, నిరోధించడం ఎవరికీ శోభస్కరం కాదు. అంతేగాక భారత రక్షణ రీత్యా కూడా మాల్దీవులు ఒక మిత్ర దేశంగా ఉండడం ఎంతో అవసరం. ఆ దేశానికి 1965లో స్వాతంత్ర్యం వచ్చినప్పటినుండీ భారత్‌కు మిత్ర దేశంగానే ఉందన్న విషయం మరువరాదు. అయితే, ఇటీవలి ఎన్నికల తరువాత కొద్దిగా తేడాలు వచ్చిన మాట నిజం.

# నిలిచిపోయిన చెత్త..




వరంగల్, జనవరి 12: వరంగల్ ట్రై సిటీలో గురువారం చెత్త సేకరణ నిలిచిపోయింది. రోజూ తెల్లవారుజాము నుంచే చెత్త సేకరణ పనిలో నిమగ్నమయ్యే స్వచ్ఛ భారత్ ఆటో డ్రైవర్లు బండ్లు పక్కన పెట్టి ఆందోళనకు దిగారు. దాదాపు నాలుగు నెలల నుంచి జీతాలు విడుదల చేయకపోవడంతో చెత్త సేకరణ నిలిపివేసి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 66 డివిజన్ లు ఉండగా.. దాదాపు 2.25 లక్షల ఇండ్లున్నాయి. నిత్యం సుమారు 450 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అవుతుంటుంది. ఇలా వెలువడే చెత్తను సిటీ శివారులోని మడికొండ డంప్ యార్డుకు తరలించాల్సి ఉంది. ఈ మేరకు నగరంలో 169 స్వచ్ఛ ఆటోలను ఏర్పాటు చేయగా.. వారంతా నిత్యం వీధుల్లో తిరుగుతూ చెత్తను సేకరించి, డంప్ యార్డుకు చేరవేస్తున్నారు.ఇంటింటా చెత్తను సేకరించి డంప్ యార్డుకు తరలిస్తున్న స్వచ్ఛ ఆటోల ఓనర్ కం డ్రైవర్లకు దాదాపు నాలుగు నెలలుగా జీతాలు అందడం లేదు. దీంతో పలుమార్లు సమస్యను గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పబ్లిక్ హెల్త్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అయినా వారు పెద్దగా పట్టించుకోలేదు. సంక్రాంతి పండుగ సమీపించడం, ఇంట్లో కనీస అవసరాలకు కూడా ఇబ్బంది పడాల్సి వస్తోందని పేర్కొంటూ స్వచ్ఛ ఆటో డ్రైవర్లు గురువారం ఆందోళనకు దిగారు. చెత్త సేకరణ ను పక్కన పెట్టి గ్రేటర్ అఫీస్ ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు కార్మికులు మాట్లాడుతూ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు నిత్యం శ్రమిస్తున్నా ప్రభుత్వ అధికారులు తమను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చెత్త సేకరిస్తూ తరచూ రోగాల బారిన పడుతున్నామని వాపోయారు. తెల్లవారుజామునే లేచి ఇంటింటా చెత్త సేకరిస్తే తమకు 15 వేల వేతనం ఇస్తున్నారని, అవి కూడా ఎటూ సరిపోవడం లేదన్నారు. ప్రతి నెలా వాహనాల రిపేర్లకే నాలుగు వేలకు పైగా ఖర్చు పెట్టాల్సి వస్తోందని వాపోయారు.నిత్యం చెత్త సేకరిస్తూ అనారోగ్యానికి గురవుతున్న స్వచ్ఛ ఆటో కార్మికులకు ఉద్యోగ, ఆరోగ్య భద్రత కల్పించాలని కార్మికులు డిమాండ్ చేశారు. స్వచ్ఛ ఆటోలు, ఓనర్ కం డ్రైవర్లను మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేసి, నెలకు రూ.24 వేల కనీస వేతనం అందించాలని కోరారు. ఇదే విషయాన్ని ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని, తమ సమస్యలను పరిష్కరించి, ఉద్యోగ, ఆరోగ్య భద్రత కల్పించేంత వరకు ఆందోళనలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కాగా స్వచ్ఛ ఆటో డ్రైవర్ల ఆందోళనతో నగరంలో చెత్త సేకరణ ప్రక్రియ నిలిచిపోగా.. శానిటేషన్ సిబ్బంది చెత్తను తొలగించే పనులు చేపట్టారు. కాగా స్వచ్ఛ ఆటోడ్రైవర్ల ఆందోళన ఇలాగే కొనసాగితే నగరంలోని ఇండ్లలో ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోయే ప్రమాదం ఉంది. మరి కార్మికుల సమస్యకు అధికారులు ఏవిధంగా పరిష్కారం చూపుతారో చూడాలి.

# నాకొక టిక్కెట్...

హైదరాబాద్, జనవరి 12,:పార్లమెంట్ ఎన్నికలు దగ్గరపడుతున్నాయి. ఎన్నారైలు, సినీ నటులు, వ్యాపార, సామాజికవేత్తలు, స్వామిజీలు పొలిటికల్ ఎంట్రీకి రెఢి అయిపోతున్నారు. రాకీయ అనుభవం లేకుండానే డైరెక్ట్‌గా ఎంపీ టికెట్ దక్కించుకోవాలనుకుంటున్నారు. తెలంగాణ బీజేపీ ఎంపీ టికెట్ల కోసం లాబీయింగ్ మొదలెట్టారు. ఇంతకీ కాషాయపార్టీ టికెట్ కోసం పైరవీలు చేస్తున్న నేతలు ఎవరు ? టికెట్లు దక్కే ఛాన్స్ ఎంతవరకుంది ఉన్నారు..? ఇది హాట్ టాపిక్‌గా మారింది.తెలంగాణ భారతీయ జనతా పార్టీలో పార్లమెంట్ ఎన్నికలకు డిమాండ్ పెరిగింది. అవకాశాన్ని దక్కించుకుని అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమవుతున్నారు పలువురు ఎన్నారైలు. సిట్టింగ్ ఎంపీలు ఉన్నచోట కూడా తమకు అవకాశం కల్పించాలని పలువురు ఎన్నారైలు పార్టీని కోరుతున్నారు. కరీంనగర్ నుంచి ఎంపీగా పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని యుప్ టీవీ సీఈవో ఉదయ్ నందన్ రెడ్డి ఇటీవలే రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డిని కలిశారట. సంఘ్ పరివార్ క్షేత్రాల నుంచి ఉదయ్ నందన్ లాబీయింగ్ చేసుకుంటున్నారట.ఇక నల్లగొండ లోక్ సభ స్థానానికి పోటీ ఎక్కువగానే ఉంది. బీజేపీ నుంచి అవకాశం కల్పించాలని మరో ఎన్నారై మన్నె రంజిత్ యాదవ్ కోరుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి నాగార్జునసాగర్ టికెట్ ఆశించి భంగపడ్డారు రంజిత్. ఇటీవలే బీజేపీ కండువా కప్పుకున్న ఎన్నారై మన్నె రంజిత్ యాదవ్.. బీజేపీ అగ్రనేతల కంట్లో పడేందుకు ప్రయత్నిస్తున్నారట. ఎలాగైనా ఈసారి పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేసేందుకు అంది వచ్చే అన్ని అవకాశాలను వాడుకుంటున్నారట.హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో బీజేపీ నుంచి పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వాలని విరంచి ఆస్పత్రి చైర్మన్ మాధవీలత కోరుతున్నారట. పాతబస్తీలో మహిళలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్న మాధవీలత సామాజిక సేవా కోణంలో టికెట్ ఇవ్వాలని పట్టుబడుతున్నారు. ఇక ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్న మందకృష్ణ మాదిగను వరంగల్ నుంచి బరిలో దింపే అవకాశాలున్నాయని పార్టీలో ఇప్పటికే చర్చసాగుతోంది. జహీరాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి బీజేపీ అధిష్టానం ఆదేశిస్తే పోటీ చేయడానికి రెఢి అంటూ ప్రకటించారు బిచ్కుంద మఠాధిపతి సోమయ్యప్ప స్వామి.ఇక ఆదిలాబాద్ ఎంపీ టికెట్ కోసం సినీ నటుడు సర్దార్ అభినవ్ కేతావత్ ప్రయత్నాలు చేస్తున్నారు. ఇటీవలే కిషన్ రెడ్డి సమక్షంలో సర్దార్ అభినవ్ పార్టీలో చేరారు. మొత్తానికి ఎన్నారైలు, సినీనటులు, స్వామిజీల ప్రయత్నాలు ఏ మేరకు సఫలీకృతమవుతాయో చూడాలి..!

# జిమెన్ షోరూం ప్రారంభోత్సవం హాజరైన కాంగ్రెస్ నాయకులు



మధిర జనవరి 12 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాటీ పరిధిలో స్టేషన్ రోడ్ లో జి వెంన్ షోరూం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు మాజీ మార్కెట్ చైర్మన్ రంగా హనుమంతరావు మున్సిపల్ కౌన్సిలర్ కోనాధని కుమార్ నియోజక వర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తూమాటి నవీన్ రెడ్డి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్ ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా సూరిఎస్సి సెల్ అధ్యక్షులు దారా బాలరాజు మున్సిపల్ కౌన్సిలర్ మునుగోటి వెంకటేశ్వర్లు మండల నాయకులు నిడమానూరు వంశీ పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు బిట్ర ఉద్దండయ్య పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కే జాంగిర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు టీవీ రెడ్డి. మాగం ప్రసాద్ సిద్ధంశెట్టి సందీప్ కోట డేవిడ్ . నాళ్ళ శ్రీనివాస్ నాళ్ల నారాయణ రావు చక్రి తదితరులు పాల్గొన్నారు .

# సెయింట్ ఆన్స్ పాఠశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు



ఎర్రుపాలెం జనవరి 12 ప్రజాపాలన ప్రతినిధి మండలం బనిగండ్లపాడు గ్రామంలో హెచ్ఎం ఫాతిమా ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో బోగి మంటలు, పాఠశాల విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగింది. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా హెచ్ఎం ఫాతిమా మేరీ విద్యార్థులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, పూర్ణిమ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కొత్త బోర్డు కోసం కసరత్తు

హైదరాబాద్, జనవరి 12,: టీఎస్పీఎస్సీ బోర్డ సభ్యుల నియామకంపై తెలంగాణ ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. ఛైర్మన్ తో పాటు పూర్తిస్థాయిలో సభ్యులను నియమించాలని ముఖ్యమంత్రి (అ)రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. బోర్డ నియామకంపై కసరత్తు ప్రారంభించిన ప్రభుత్వం... కొందరు బ్యూరోక్రాట్ల పేర్లతో పాటు ప్రొఫెసర్ల పేర్లను పరిశీలిస్తున్నట్లు సమాచారం. బోర్డును వీలయినంత త్వరగా నియమించాలని భావిస్తోంది. గత ప్రభుత్వ హయాంలో నియమించిన బోర్డు ఛైర్మన్‌తో పాటు ముగ్గురు సభ్యుల రాజీనామాలను గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఆమోదించారు. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త బోర్డు ఏర్పాటుపై దృష్టి సారించింది. నోటిఫికేషన్లు ఇవ్వాలన్నా, ఉద్యోగాలు భర్తీ చేయాలన్నా...పరీక్షలు నిర్వహించాలంటే బోర్డే కీలకం. అందుకే తెలంగాణ ప్రభుత్వం టీఎస్పీఎస్సీ బోర్డ నియామకంపై సీనియస్ గా కసరత్తు చేస్తోంది. గతంలో మాదిరిగా పొరపాట్లు జరగకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.గత ప్రభుత్వ హయాంలో ప్రశ్నాపత్రాలు లీక్ కావడం, పరీక్షల నిర్వహణలో బోర్డు విమర్శల పాలయింది. పరీక్షపేపర్ లీకులో బోర్డులో పని చేసే ఉ




ద్యోగులే ఉండటం రాజకీయ దుమారం రేపింది. మళ్లీ ఇలాంటి ఘటనలు జరగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. నిబంధనల ప్రకారం బోర్డులో ఛైర్మన్, 10 మంది సభ్యులు ఉండాలి. ప్రస్తుతం ఇద్దరు సభ్యులు మాత్రమే ఉన్నారు. ఛైర్మన్ పదవితో పాటు 8 మంది సభ్యుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇద్దరు సభ్యులను పరిగణనలోకి తీసుకుంటే ఛైర్మన్‌తో పాటు తొమ్మిది మంది సభ్యుల్ని ప్రభుత్వం నియమించాల్సి ఉంది. బోర్డులో కీలకమైన కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ పోస్టు కూడా ఖాళీగా ఉంది. నిబంధనల ప్రకారం ఇతర రాష్ట్రాలకు చెందిన, తెలంగాణ ఐఏఎస్ ను ఈ పోస్టులో నియమించాల్సి ఉంటుంది. గతంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ గా పని చేసిన ఐఏఎస్ అధికారి సంతోష్...జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్‌గా నియమితులయ్యారు. అప్పటి నుంచి ఈ పోస్టు ఖాళీగా ఉంది. కొత్త బోర్డు సభ్యులను నియమించిన తర్వాత పోటీ పరీక్షలు నిర్వహించాలని సర్కార్ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. టీఎస్‌పీఎస్సీని పూర్తిగా ప్రక్షాళన చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. ఇతర రాష్ట్రాల పబ్లిక్ సర్వీసు కమిషన్ అనుసరిస్తున్న విధివిధానాలను అధ్యయనం చేసేందుకు ఉన్నతాధికారుల కమిటీని ఏర్పాటు చేశారు. కేరళ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మెరుగైన విధానాలను కమిటీ అధ్యయనం చేసింది. కొన్ని రాష్ట్రాల పబ్లిక్ సర్వీసు కమిషన్ల పనితీరును పరిశీలించనుంది. తర్వాత అధ్యయన నివేదిక సభ్యులు ప్రభుత్వానికి అందజేయనున్నారు. కమిషన్‌లో పలు మార్పులు జరిగే అవకాశంద ఉంది. యూపీఎస్సీ ఛైర్మన్‌ను కలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి...పోటీ పరీక్షల నిర్వహణ పారదర్శకంగా నిర్వహించేందుకు సలహాలను కోరారు. కొత్త బోర్డు నియమించిన వెంటనే ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేసే అవకాశం ఉంది. గ్రూప్-2 పరీక్షలతో ఇప్పటి వరకు పరీక్షల తేదీలు ప్రకటించని నోటిఫికేషన్లకు షెడ్యూలు ప్రకటించనుంది

# కేంద్రం ప్రభుత్వ పథకాలను ప్రజలు ఉపయోగించుకోవాలి: రామచంద్రపురం సర్పంచ్




మధిర రూరల్ జనవరి 12 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో ప్రతి గ్రామంలో కేంద్రం ప్రభుత్వం పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ద్వారా గ్రామాల్లో గ్రామ సభలు ఏర్పాటు చేసి ప్రజల్లో అవగాహన పరచి చైతన్య పరచాలి అని జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు సంకల్ప యాత్రలో భాగంగాశక్రవారంరోజు రామచంద్రాపురం గ్రామంలోకార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకువివరించేందుకు వికాసీత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం చేపట్టినట్లు కొ ఆర్డినేటర్ మోదుగు ప్రభాకర్ తెలియ పరిచి నారు. ఇందులో భాగంగా , గ్రామ సర్పంచ్ మార్తి నరసింహారావు అధ్యక్షతన భారత్ సంకల్ప యాత్ర సభ ప్రారంభినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కేంద్రం ప్రభుత్వం పథకాలైన ఆయుష్మాన్ భారత్ పోస్ట్ ఆఫీస్ పథకాలు, బ్యాంకింగ్ రంగా పథకాలు ఉజ్వల్ గ్యాస్ కనెక్షన్, పలు పథకాలు, పలు కేంద్రం ఇన్సూరెన్స్, ఆడపిల్లల సురక్ష రక్షణపథకాలు, ఐసిడిఎస్ పంచాయతీ రాజ్ పథకాలు అవగాహన కలిగి ఉపయోగించు కోవాలి అని వివరించినారు. వైద్య సిబ్బంది టీబీ ముక్త్ భారత్ గురించివివరించినారు.








**కావలెను**

స్నేహ గ్రూప్, హైదరాబాద్ నందు పనిచేయుటకు
మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
నెలకు రూ.15,000/- జీతం,
ట్రావెలింగ్ అలవెన్సు, ఇన్సెంటివ్ ఇవ్వబడును.
ఆసక్తి గలవారు మీ వివరాలని
ఈ క్రింది నెంబర్ కి వాట్సాప్ చేయగలరు.
7660027683, 91549 58315












# ఆరు గ్యారెంటీల అమలుపై దృష్టి

హైదరాబాద్, జనవరి12, :తెలంగాణలోని రేవంత్ రెడ్డి సర్కార్ అభయహస్తం ఆరు గ్యారెంటీల అమలుకు దృష్టిసారించింది. ఈ మేరకు ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించి.. దరఖాస్తులను స్వీకరించింది. రాష్ట్రవ్యాప్తంగా కోటికి పైగానే దరఖాస్తులొచ్చాయి. జనవరి ఆరున ఈ కార్యక్రమం ముగిసిన నాటి నుంచి ప్రజాపాలన దరఖా స్తుల డేటా ఎంట్రీ ప్రక్రియ రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతోంది. ఈ క్రమంలో ప్రజాపాలనలో స్వీకరి ంచిన దరఖాస్తుల్లో తప్పులుంటే సరి చేసిన తరువాతే వాటిని ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశిం చారు. దరఖాస్తుల్లో తప్పులు ఉన్నంత మాత్రన పక్కన పెట్టొద్దని.. తప్పులుంటే దరఖాస్తుదారులకు ఫోన్ చేసి వివరాలను సేకరించాలని సూచించారు. అన్ని డీటేల్స్ తీసుకోన్న తర్వాతే ఆన్లైన్ లో డేటా ఎంట్రీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించినట్లు కాంగ్రెస్ నేత కస్తూరి నరేందర్ తెలిపారు. ధరణి కారణంగా ఏర్పడిన సమస్యలు పరిష్కరించేందుకు కసరత్తు మొదలైంది. భూ సమస్యల పరిష్కారానికి ధరణి పోర్టల్‌పై ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కమిటీ తొలి సమావేశం జరిగింది. రాష్ట్ర ప్రజలు, రైతాంగం ధరణి పోర్టల్ ద్వారా చాలా ఇబ్బంది పడ్డారని కమిటీ సభ్యుడు, కాంగ్రెస్ సీనియర్ నేత కోదండరెడ్డి అన్నారు. ఆన్‌లైన్‌లో చాలా భూములు ఎంటర్ కాలేదని.. ఈ కారణంగా పలువురికి ప్రభుత్వ




పథకాలు అందలేదని అన్నారు. సన్నకారు చిన్నకారు రైతులు భూమి అమ్ముకోవడానికి ఇబ్బందిపడ్డారని తెలి పారు. ధరణిలో మార్పులు చేర్పులు చేస్తామని గతంలోనే సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని కోదండరెడ్డి తెలిపారు. వేగంగా సమస్య పరిష్కారం కోసం కమిటీ వేశారని.. గతంలో జరిగిన తప్పులు పునరావృతం కాకుండా అడుగులు వేస్తామని అన్నారు. ఇప్పటికే డేటాను సేకరించామని.. త్వరలోనే దీనిపై ప్రభుత్వానికి సూచనలు చేస్తామని కమిటీ సభ్యులు తెలిపారు. రుణ మాఫీ కోసం లోన్లు...మనం అవసరం కోసం ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుంటాం. ఈ మొత్తాన్ని ఈఎంఐ రూపంలో బ్యాంకులకు చెల్లించే పద్ధతి ప్రస్తుతం అమలులోకి వచ్చింది. ఇక వస్తువులు కొనుగోలు చేసినప్పుడు సున్నా వడ్డీతో ఈఎంఐ చెల్లించే అవకాశాలు ఉన్నాయి? తెలంగాణ ప్రభుత్వం కూడా రైతు రుణమాఫీ విషయంలో ఇదే విధానం అవలంభించాలని భావిస్తోంది. తాము అధికారంలోకి వస్తే ఏకకాలంలో రూ. 2 లక్షల వరకు పంట రుణాలు మాఫీ చేస్తామని ఎన్నికల ముందు టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈమేరకు మేనిఫెస్టోలో కూడా పేర్కొన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. దీంతో ఇచ్చిన మాట ప్రకారం పంట రుణాల మాఫీకి ప్రభుత్వం కొత్త ప్లాన్ వేస్తోంది. ప్రస్తుతం రాష్ట్రం రూ. 6 లక్షల కోట్ల అప్పుల్లో ఉంది. ఇలాంటి పరిస్థితిలో రుణమాఫీ, అదీ ఏకకాలంలో చేయడం కత్తిమీద సామే. కానీ, కాంగ్రెస్ సర్కార్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ కావడంతో దానిని నెరవేర్చాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో నిధుల సమీకరణ కష్టతరంగా మారింది. ఈ పరిస్థితిలో రేవంత్ సర్కార్ పంట రుణ మాఫీకి కొత్త ఆలోచనను తెరపైకి తెచ్చింది. ఏకకాలంలో పంట రుణాలు మాఫీ చేసి.. ఆ మొత్తాన్ని వాయిదా పద్ధతిలో బ్యాంకులకు చెల్లించాలని భావిస్తోంది. ఈమేరకు ప్రణాళిక రూపొందిస్తోంది. ఈ విషయమై ఇప్పటికే బ్యాంకర్లతో చర్చలు కూడా జరిపింది. పంట రుణాల మాఫీ కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాట చేయాలన్న ఆలోచనలో ఉంది. ఈ విషయాన్ని ట్విట్టర్‌లో ప్రకటించింది. ఈ కార్పొరేషన్‌కు స్టాంపులు, రిజిస్ట్రేషన్లు, వాణిజ్య పన్నుల శాఖల ద్వారా వచ్చే ఆదాయంలో కొంత భాగాన్ని మళ్లించాలని నిర్ణయించింది. రైతులకు ఒకేసారి రుణాలు మాఫీ చేయాలని బ్యాంకులను ప్రభుత్వం కోరింది. ఈమేరకు మాఫీ అయిన మొత్తాన్ని ఈఎంఐ పద్ధతిలో నెలనెలా బ్యాంకులకు చెల్లించే ప్రతిపాదనను సిద్ధం చేసింది. తెలంగాణలో 30 లక్షల మంది రైతులు పంట రుణాలు తీసుకున్నట్లు అధికారులు గుర్తించారు. రూ. 2 లక్షల చొప్పన మాఫీ చేస్తే.. ప్రస్తుతం రూ. 32 వేల కోట్లు అవసరం. 2014, 2018 ఎన్నికల్లో పంట రుణాల మాఫీ హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్.. 2014లో విజయవంతంగా రుణాలు మాఫీ చేసింది. 2018లో మాత్రం ఇబ్బంది పడింది. పూర్తిస్థాయిలో రుణాలు మాఫీ చేయలేకపోయింది. ఎన్నికల షెడ్యూల్ రావడంతో ప్రక్రియ నిలిచిపోయింది. ఇది కూడా ఎన్నికల్లో ఆ పార్టీ ఓటమికి ఓ కారణం. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ఏక కాలంలో పంట రుణాలు మాఫీ చేస్తామని హామీ ఇచ్చింది. మాట నిలబెట్టుకోవడానికి ఇప్పుడు కొత్త ప్లాన్‌తో ముందుకు వెళ్తోంది. ఈఎంఐ పద్ధతిలో రుణాల చెల్లింపు ప్రతిపాదనపై బ్యాంకర్లు ఏవిధంగా స్పందిస్తారో చూడాలి.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



మధిర జనవరి 12 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో విద్యుత్ శాఖ వారి ఆధ్వర్యంలోభారతీయ యువత స్ఫూర్తి ప్రదాత శ్రీ స్వామి వివేకానంద జయంతి సందర్భంగా విద్యుత్ శాఖ సబ్ డివిజన్ కార్యాలయంలో అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ శ్రీమతి ఎమ్. అనురాధ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళి అర్పించారు. ఘనంగా నిర్వహించిన ఈ కార్యక్రమం లోపట్టణ మరియు రూరల్ అసిస్టెంట్ ఇంజనీర్స్ ఎస్. అనిల్ కుమార్, కె. నాగేశ్వరావు, సబ్ ఇంజనీర్ లావణ్య, సబ్ డివిజన్ మరియు ఈ ఆర్ ఓ కార్యాలయం సిబ్బంది శ్రీధర్, నరేష్, సత్యనారాయణ, లక్ష్మి, కుమారి తదితరులు పాల్గొని స్వామి వివేకానంద చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఘనమైన నివాళులు అర్పించారు.

## శీలం వెంకటరెడ్డిని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు మున్సిపల్ కౌన్సిలర్



మధిర జనవరి 12 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధి లోభరత్ విద్యా సంస్థల అదినేత శీలం వెంకటరెడ్డి కంటి ఆపరేషన్ చేపించుకొగ వారిని పరామర్శించిన మునిసిపల్ చైర్ పర్సన్ మొండితోక లత జయాకర్ ,వారితో బిఆర్ఎస్ నాయకులు వాసిరెడ్డి నాగేశ్వరావు , మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ రంగాశెట్టి కోటేశ్వరరావు సొసైటీ చైర్మన్ బిక్కి ప్రసాద్ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు రాఘవరావు , 6వ వార్డ్ కౌన్సిలర్ ఓంకార్ వరలక్ష్మి , టిఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు కనుమూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు

## అరవింద్ అలిశెట్టి ఘరానా మోసం..!



హైదరాబాద్, జనవరి 12,: భారత రాష్ట్ర సమితి అధికారంలో ఉన్నప్పుడు అరవింద్ అలిశెట్టి అనే వ్యక్తి తెలంగాణ భవన్ దగ్గర చక్కర్లు కొట్టేవాడు. కేటీఆర్ కు అత్యంత సన్నిహితంగా ఉండేవాడు. ఒకానొక దశలో కేటీఆర్ కు సలహాలు సూచనలు ఇచ్చే స్థాయికి ఎదిగాడు. నగరంలో ఎక్కడ చూసినా అరవింద్ అలిశెట్టి పేరుతో ఫ్లెక్సీలు ఉండేటివి. కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు, సంతోష్ రావు, కవిత పేర్లతో విరివిగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసేవాడు. అరవింద్ అలిశెట్టి కేటీఆర్ కు అత్యంత సన్నిహితంగా ఉండటంతో అధికారులు కూడా విపరీతమైన గౌరవ మర్యాదలు ఇచ్చేవారు. ఆయన చేయమన్న పనులు చేసేవారు. కేటీఆర్ తో ఉన్న సాన్నిహిత్యాన్ని అనుకూలంగా మలచుకున్న అరవింద్.. ఆయన పేరుతో ఐదు కోట్లు వసూలు చేశాడని ఆరోపణలు ఉన్నాయి. పైగా కేటీఆర్ పేరును విస్తృతంగా వాడుకొని పలుచోట్ల ఆస్తులు కూడపెట్టాడు అనే విమర్శలున్నాయి. అయితే అరవింద్ కు డబ్బులు ఇచ్చిన వారంతా ఇటీవల పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు రంగంలోకి దిగారు. పైగా ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న నేపథ్యంలో పోలీసులకు విస్తృత అధికారాలు ఇవ్వటంతో వారు విచారణకు దిగారు.. దీంతో అరవింద్ అసలు నిజస్వరూపం బయటపడింది. కేటీఆర్ పేరు చెప్పి ఐదు కోట్లు వసూలు చేయడంతో పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం అతడు పోలీసుల విచారణ ఎదుర్కొంటున్నాడు. కేవలం ఈ ఐదు కోట్లు మాత్రమే కాకుండా బెంగళూరు ప్రాంతంలోనూ వసూలు చేశాడని.. ఇంకా ఈయన వెనుక అనేక మంది ఉన్నారని పోలీసులు చెబుతున్నారు. లోతుగా విచారిస్తే మరిన్ని విషయాలు బయటపడతాయని వారు చెబుతున్నారు. ఇక అరవింద్ తెలంగాణ భవన్ మాత్రమే కాకుండా హైదరాబాద్ నగర వ్యాప్తంగా విపరీతంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశాడు. అంతేకాదు ఇటీవల తెలంగాణకు బలం, దళం బలగం, కేటీఆర్ వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో.. ఆ వ్యాఖ్యలను ఉటంకిస్తూ అరవింద్ ఫ్లెక్సీ కూడా ఏర్పాటు చేశాడు. ఎప్పుడైతే అరవింద్ వ్యవహారం తెరపైకి వచ్చిందో అప్పుడే భారత రాష్ట్ర సమితి వర్గాలు జాగ్రత్త పడ్డాయి. తెలంగాణ భవన్ వద్ద అరవింద్ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని తొలగించాయి. కేటీఆర్ ఆదేశాల మేరకు హైదరాబాద్ నగరంలోని ఇతర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను కూడా తొలగించే విధంగా భారత రాష్ట్ర సమితి వర్గాలు అడుగులు వేస్తున్నాయి. అరవింద్ ఉదంతంతో భారత రాష్ట్ర సమితి అధిష్టానం గతంలో మంత్రుల వద్ద పీఏలుగా, పిఆర్వోలుగా పని చేసిన వారికి సంబంధించిన వ్యవహారాలపై ఆరా తీస్తున్నట్టు తెలుస్తోంది. అయితే గతంలో పనిచేసిన కొంతమంది మంత్రుల వ్యక్తిగత కార్యదర్శులు వివిధ వివాదాల్లో తల దూర్చిన నేపథ్యంలో? వారిపై కూడా ప్రత్యేకంగా దృష్టి సారించినట్టు ప్రచారం జరుగుతున్నది. గతంలో వారు ఎలాంటి వ్యవహారాల్లో తల దూర్చారు? భూములు కొనుగోలు చేశారా? ప్రభుత్వాధికారులను ఇబ్బంది పెట్టారా? అనే కోణాల్లో ఆరా తీస్తున్నట్టు తెలుస్తోంది. మొత్తానికి అరవింద్ ఎపిసోడ్ తో ఒక్కసారిగా భారత రాష్ట్ర సమితి డిఫెన్స్ లో పడింది. అరవింద్ ఉదంతం నేపథ్యంలో కేటీఆర్ కోటరీలోకి కొత్త వ్యక్తులు ఎవరిని కూడా అనుమతించడం లేదని ప్రచారం జరుగుతున్నది.

## చెయ్యెత్తి జై కొడుతున్న మున్సిపాల్టీలు

హైదరాబాద్, జనవరి 12,: తెలంగాణ రాష్ట్రంలోని మున్సిపాలీట్లల్లో అవిశ్వాస ఘంటికలు మోగుతున్నాయి. గత బీఆరెస్ ప్రభుత్వం మూడేళ్ల పదవీకాలం అనంతరం చైర్మన్లు, వైస్ చైర్మన్లపై అవిశ్వాసం పెట్టవచ్చన్న నిబంధనను నాలుగేళ్లకు మార్చుతూ మున్సిపల్ చట్ట సవరణ చేసింది. అయితే గవర్నర్ తమిళిసై దీనిని ఆమోదించలేదు. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో మున్సిపాల్టీ పాలక వర్గాల్లో ఒక్కసారిగా అసమ్మతి భగ్గుమన్నది. అవిశ్వాస తీర్మానాలకు తెరలేచింది. మున్సిపాల్టీల్లో కౌన్సిలర్ల బలాబలాల్లో వేగంగా మార్పులు చోటుచేసుకుని అవిశ్వాస తీర్మా నాలు పెడుతున్నారు. గత నాలుగు రోజుల్లో నాలుగైదు పెద్ద మున్సిపాల్టీల్లో అధికారం చేతులు మారింది. రాష్ట్రవ్యాప్తంగా 40sపైగా మున్సిపాల్టీల్లో చైర్మన్, మేయర్లు, వైస్ చైర్మన్లపై అవిశ్వాసం ప్రతిపాదించారు. గత మున్సిపల్ ఎన్నికల్లో అప్పటి అధికార బీఆరెస్ రాష్ట్రంలోని 128 మున్సిపాల్టీల్లో, 13 కార్పొరేషన్లలో పాలకవర్గాలను కైవసం చేసుకుంది. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పలువురు బీఆరెస్ కౌన్సిలర్లు కాంగ్రెస్‌లో చేరారు. దీంతోపాటు సొంత పార్టీలోని అసమ్మతి కారణంగా బీఆరెస్ కౌన్సిలర్లు మెజార్టీగా




అవిశ్వాసాలకు మద్దతునిస్తున్నారు. స్థానిక అధికారం చేతుల్లోకి వస్తాండటంతో మున్సిపాల్టీల్లో అధికార సాధనకు పోటాపోటీ నెలకొంది. దీంతో అవిశ్వాస రాజకీయాలు జోరందుకోగా, అవిశ్వాసం పెట్టిన కౌన్సిలర్లతో చైర్మన్ పదవులు ఆశిస్తున్న వారు క్యాంపు రాజకీయాలు చేస్తున్నారు. మూడేళ్లపాటు అధికారంలో ఉన్నవారిని చూసి తమకు కూడా అధికారం కావాలన్న లక్ష్యంతో కొందరు కౌన్సిలర్లు ఉన్నారు. మరికొందరు కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఆ పార్టీలోకి మారిపోతున్నారు. హెచ్ఎండీఏ పరిధిలో ఆరు మున్సిపాల్టీల్లో అవిశ్వాసాలు ప్రతిపాదించారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథార్టీ పరిధిలో మేడ్చల్, దమ్మాయిగూడ, గుండ్లపోచంపల్లి, ఆదిబట్ల, నాగారం, పెద్ద అంబర్‌పేట్, జవహర్‌నగర్ మున్సిపాల్టీల్లో అవిశ్వాస తీర్మానాలకు నోటీస్‌లు ఇచ్చారు. నల్లగొండ , బెల్లంపల్లి, నర్సాపూర్ లో బీఆర్ఎస్ పదవుల్ని కోల్పోయింది. కొన్ని చోట్ల చైర్మన్లే కాంగ్రెస్ లో చేరిపోయి పదవులు కాపాడుకుంటున్నారు. చౌటుప్పల్, యాదగిరిగుట్ట చైర్మన్లు కాంగ్రెస్‌లో చేరిపోవడంతో తాత్కాలికంగా పదవీగండం తప్పింది. జమ్మికుంట, ఇల్లెందు చైర్మన్లపైన, ఆదిబట్ల చైర్‌పర్సన్‌పైన, కామారెడ్డి వైస్ చైర్ పర్సన్‌పైన అవిశ్వాసం నోటీస్‌లు ఇచ్చారు. కాంగ్రెస్‌లో గెలిచి బీఆరెస్‌లో చేరి చైర్ పర్సన్ అయిన ఆర్తిక అప్పటి స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డితో విబేధాలతో బీఆరెస్ నుంచి మళ్లీ కాంగ్రెస్‌లో చేరారు. అయితే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వర్గీయుడు నిరంజన్‌రెడ్డి ఆమెకు వ్యతిరేకంగా తన మద్దతుదారులతో కలిసి అవిశ్వాసం నోటీస్ ఇచ్చారు. అవిశ్వాసం గండం గట్టేక్కేందుకు నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపాల్టీ చైర్మన్ అంకం రాజేందర్, వైస్ చైర్మన్ ఖలీల్ అహ్మద్‌లపై పెట్టిన అవిశ్వాసం నాటకీయ ఫక్కీలో చివరి నిమిషంలో రద్దయ్యింది. 12మంది కౌన్సిలర్లకుగాను 9మంది అవిశ్వాసంపై సంతకాలు చేశారు. చైర్మన్, వైస్ చైర్మన్లు హైకోర్టును ఆశ్రయించి స్టే ఆర్డర్ సాధించడంతో ఓటింగ్ ప్రక్రియ ఆఖరి క్షణంలో నిలిచిపోయింది. నల్లగొండ జిల్లా నందికొండ (నాగార్జున సాగర్) మున్సిపాల్టీ చైర్మన్‌పై పెట్టిన అవిశ్వాసం తీర్మానం ఓటింగ్ సైతం శుక్రవారం జరుగాల్సివున్న హైకోర్టు స్టేతో అదికూడా ఓటింగ్ రోజునే నిలిచిపోయింది. భువనగిరిలో ఈ నెల 23న అవిశ్వాసంపై ఓటింగ్ జరుగనుంది. ఇప్పటికే కొంతమంది చైర్మన్లు హైకోర్టు స్టేలతో అవిశ్వాస గండాలను తాత్కాలికంగా అధిగమించిన నేపథ్యంలో మిగతావారు కూడా స్టేల కోసం కోర్టులకు పరుగెత్తుతున్నారు. బీఆర్ఎస్ ముఖ్య నేతలు ద్వితీయ శ్రేణి నేతల పదవులు కాపాడలేకపోతున్నారు. వారు పార్టీ మారకుండా ఆపలేకపోతున్నారు. ఫలితంగా క్యాడర్ బలహీనం అవుతోంది. పార్లమెంట్ ఎన్నికలకు ముందు ఇది బీఆర్ఎస్ పార్టీకి ఇబ్బందికరంగా మారింది.

## ఘనంగా జాతీయ యువజన దినోత్సవం



ఎర్రుపాలెం. జనవరి 12 ప్రజాపాలన ప్రతినిధి ఎర్రిపాలెం మండలం స్థానిక గ్రంథాలయ ఆవరణంలో కిండ్లీ రూరల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో స్వామి వివేకానందుని పటానికి పూలమాలలు అలంకరించి యువత కు మిఠాయిలు పంపిణీ చేశారు స్వామి వివేకానంద ని జన్మదినోత్సవాన్ని జాతీయ యువజన దినోత్సవం గా పేర్కొనవటం గొప్ప విశేషమని సొసైటీ అధ్యక్షురాలు వి. అనుష పేర్కొన్నారు. యువతి యువకులు సరైన మార్గంలో నడిచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పేర్కొన్నారు నేటి యువత చిన్న కారణాలకే పెద్ద నిర్ణయాలు తీసుకొని వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు అన్నారు. యువత చెడు అలవాట్లకు లోను కాకుండా ఉన్నత శిఖరాల వైపు వెళ్లే అందుకు జ్ఞానాన్ని సమపాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు సత్యనారాయణ కనకవెల్లి , నాగరాజు,కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## యువతకు స్వామి వివేకానంద జీవిత చరిత్ర స్ఫూర్తిదాయకం: జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ప్రజా పాలన ప్రతినిధి ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో జనవరి 12: నేటి తరం యువతకు స్వామి వివేకానంద జీవిత చరిత్ర స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జిల్లా యువజన, క్రీడా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ యువజన దినోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేసి, స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భారత దేశ ఖ్యాతిని, సంప్రదాయాలను ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన గొప్ప వ్యక్తి స్వామి వివేకానంద అని, ఆయన జీవిత చరిత్ర ఆధారంగా చేసుకుని నేటి యువత రాబోవు తరాలకు ఆదర్శంగా నిలవాలని తెలిపారు. అనంతరం జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా జిల్లా యువజన, క్రీడా శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన ఉపన్యాస, వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు మెమోంటోలను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడా శాఖ అధికారి సురేష్, నేషనల్ యూత్ అవార్డు గ్రహీతలు కొండా రవి, ఈదునూరి శంకర్, జిల్లా అధికారులు, యువత, విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# అంతరిక్షం లోకి వెళ్ళిన తొలి భారతీయ వ్యోమగామి రాకేశ్ శర్మ




అంత రిక్షం లోకి వెళ్ళిన తొలి భారతీయ వ్యోమగామి రాకేశ్ శర్మ. 1984 ఏప్రిల్ 3 న సోవియట్ యూనియన్ (ప్రస్తుతపు రష్యా) కు చెందిన సోయజ్ టి-11 రాకెట్ ద్వారా మరో ఇద్దరు రష్యన్ వ్యోమగాముల తో కల్సి బైకనూర్ అంతరిక్ష కేంద్రం నుంచి అంతరిక్షంలోకి వెళ్ళినాడు. అంతరిక్షంలోకి వెళ్ళిన ప్రపంచపు వ్యోమగాములలో ఇతను 138వ వాడు. రాకేష్ శర్మ 1949 జనవరి 13న భారతదేశంలోని ప్రస్తుత పంజాబ్‌లోని పాటియాలాలో జన్మించారు. శర్మ సెయింట్ జార్జ్ గ్రామర్ స్కూల్ , హైదరాబాద్ లో చదివాడు మరియు హైదరాబాద్ నిజాం కళాశాల నుండి పట్టభద్రు డయ్యాడు. అతను జూలై 1966 లో నేషనల్ డిఫెన్స్ అకాడమీలో వైమానిక దళ ఫ్లైట్‌గా చేరాడు. 1970లో పైలట్‌గా ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లోకి ప్రవేశించాడు. 35వ నేషనల్ డిఫెన్స్ అకాడమీ పూర్వ విద్యార్థి, శర్మ 1970లో ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లో టెస్ట్ పైలట్‌గా చేరారు. 1984లో స్క్వాడ్రన్ లీడర్ స్థాయికి పదోన్నతి పొంది అనేక స్థాయిల ద్వారా అభివృ ద్ధి చెందారు. భారత వైమానిక దళం సోవియట్ ఇంటర్‌కోస్మోస్ స్పేస్ ప్రోగ్రామ్‌ల మధ్య ఉమ్మడి కార్యక్రమంలో భాగంగా అంతరిక్షం లోకి వెళ్లేందుకు కాస్మోనాట్ కావ డానికి 20 సెప్టె ంబర్ 1982న ఎంపిక య్యాడు. 1984 లో, శర్మ 3 ఏప్రిల్ 1984 న కజక్ సోవి యట్ సోషలిస్ట్ రిపబ్లిక్‌లోని బైకో నూర్ కాస్మోడ్రోమ్ నుండి ప్రయో గించిన సోవియట్ రాకెట్ సోయుజ్ టి-11 లో ప్రయాణించి అంతరిక్షంలోకి ప్రవేశించిన మొదటి భారతీయ పౌరుడు అయ్యాడు. శర్మతో సహా వ్యోమగాములను మోసే సోయుజ్ టి-11 వ్యోమనౌక డాక్ చేయబ డింది. షిప్ యొక్క కమాండర్ యూరీ మాలిషెవ్ మరియు ఫ్లైట్ ఇంజనీర్ గెన్నాడి స్ట్రెకలోవ్‌లతో కూడిన ముగ్గురు సభ్యుల సోవి యట్-ఇండియన్ అంత ర్జాతీయ సిబ్బందిని సల్యూట్ 7 ఆర్బిటల్ స్టేషన్‌కు బదిలీ చేసింది. శర్మ 7 రోజులు, 21 గంటలు, 40 నిమిషా లు సల్యూట్ 7లో గడిపాడు. ఈ సమయంలో అతని బృందం నలభై మూడుతో కూడిన శాస్త్రీయ, సాంకే తిక అధ్యయనాలను నిర్వహిం చింది. అతని పని ప్రధానంగా బయోమెడిసిన్ మరియు రిమోట్ సెన్సింగ్ రంగాలలో ఉంది. సిబ్బం ది మాస్కోలో అధికారులతో అప్పటి భారత ప్రధాని ఇందిరా గాంధీతో సంయుక్త టెలివిజన్ వార్తా సమావేశాన్ని నిర్వహించారు . అంతరిక్షం నుండి భారతదేశం ఎలా ఉందని ఇందిరా గాంధీ శర్మను అడిగినప్పుడు, అతను " సారే జహాన్ సే అచ్చా ' అని బదులిచ్చారు. భారతదేశం బ్రిటీష్ వలస పాలనలో ఉన్నప్పుడు రచించిన ఇక్బాల్ రాసిన దేశభక్తి కవిత యొక్క శీర్షిక ఇది , అది నేటికీ ప్రజాదరణ పొందింది. సోయుజ్ టి-11 లో శర్మ ప్రయాణించడంతో , భారతదేశం అంతరిక్షంలోకి మనిషిని పంపిన 14వ దేశంగా అవతరి ంచింది. శర్మ వింగ్ కమాం డర్‌గా పదవీ విరమణ చేసి, తర్వాత 1987లో హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ లో చేరారు , హిందుస్థాన్ ఏరో నాటిక్స్ లిమిటెడ్ నాసిక్ డివి జన్‌లో చీఫ్ టెస్ట్ పైలట్‌గా 1992 వరకు పనిచే శారు, హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ యొక్క చీఫ్ టెస్ట్ పైలట్‌గా పని చేయడానికి బెంగళూరుకు వెళ్లారు. శర్మ 2001లో విమానయానం నుండి రిటైర్ అయ్యాడు. శర్మ అంతరిక్షం నుండి తిరిగి వచ్చిన తర్వాత సోవి యట్ యూనియన్ యొక్క హీరో గౌరవాన్ని పొందారు. ఇప్పటి వరకు ఈ గౌరవం పొందిన ఏకైక భారతీ యుడిగా మిగిలిపో యాడు. అతని కి,అతని మిషన్‌లోని ఇద్దరు సోవియట్ సభ్యులు మాలిషెవ్, స్ట్రెకలోవ్‌లకు భారత దేశం తన అత్యున్నత శాంతికాల శౌర్య పురస్కారం అశోక చక్రను కూడా ప్రదానం చేసింది.

# గూగుల్ లో లేఆఫ్స్




ముంబై, జనవరి 12,: గూగుల్‌లో లేఆఫ్‌లు కొనసాగుతూనే ఉన్నాయి. పేరెంట్ కంపెనీ ఆల్ఫాబెట్ ఇటీవలే లేఆఫ్‌లపై మరో కీలక ప్రకటన చేసింది. డిజిటల్ అసిస్టెంట్, హార్డ్‌వేర్, ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్స్‌లో వంద మంది ఉద్యోగులను తొలగిం చనున్నట్టు వెల్లడించింది. కాస్ట్ కట్టింగ్‌లో భాగంగా ఈ లేఆఫ్‌లు కొన్నాళ్ల పాటు కొనసాగించక తప్పదని తేల్చి చెప్పింది. వాయిస్ బేస్డ్ గూగుల్ అసిస్టెంట్స్ తో పాటు ఏఖీ హార్డ్‌వేర్‌లోని ఉద్యోగులపై ఈ ఇంపాక్ట్ పడనుంది. వీళ్లతో పాటు కంపెనీ సెంట్రల్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్‌లోని ఉద్యోగులకూ వేటు తప్పడం లేదు. మారుతున్న పరిస్థితుల ఆధారంగా కంపెనీలో మార్పులు చేర్పులు చేయాల్సి వస్తోందని గూగుల్ వివరించింది. ప్రపంచవ్యాప్తంగా ఈ డిపార్ట్‌మెంట్స్‌కి చెందిన ఉద్యోగులను తొలగిస్తామని స్పష్టం చేసింది. "2023 సెకండాఫ్‌లో కంపెనీలోని చాలా వరకూ టీమ్స్‌లో మార్పులు చేర్పులు చేయాల్సి వచ్చింది. కేవలం పనిని మరింత ఎఫెక్టివ్‌గా చేయాలన్న ఉద్దేశంతోనే ఈ మార్పులు చేశాం. ఉన్న వనరులతోనే మంచి ఫలితాలు రాబట్టాలని చూస్తున్నాం. కొన్ని టీమ్స్‌లో కొంత మందిని తొలగించక తప్పడం లేదు. ప్రపంచవ్యాప్తంగా ఈ లేఆఫ్‌ల ప్రభావం ఉంటుంది"ఇప్పటికే కొంత మంది ఉద్యోగులకు గూగుల్ సమాచారం అందించింది. ఉద్యోగంలో నుంచి తొలగిస్తున్నట్టు వెల్లడించింది. అయితే...గూగుల్‌లో వేరే ఉద్యోగాలకు అప్లై చేసుకునే అవకాశం కల్పించింది. కానీ...ఉన్నట్టుండి ఇలా తొలగిస్తే ఎలా అని ఉద్యోగులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే కొంత మంది బాధితులు సోషల్ మీడియాలో పోస్ట్‌లు పెడుతున్నారు. తమకు ఉద్యోగ భద్రత దొరికే వరకూ పోరాడుతూనే ఉంటాం అని కొందరు భావోద్వేగానికి లోనవుతున్నారు. ఈ లేఆఫ్‌లు కొనసాగుతుండగానే ఈతిబిఎతిబి కంపెనీ కో ఓనర్స్‌తో పాటు మరి కొంత మంది కీలక వ్యక్తులు కంపెనీని వీడుతున్నారు. 2019 నవంబర్‌లో ఇవి మార్కెట్‌లోకి వచ్చాయి. అలా వచ్చాయో లేదో వెంటనే ట్రెండ్ సృష్టించాయి. గూగుల్ ఈ ఫిట్‌బిట్ కంపెనీని 2 బిలియన్ డాలర్లు ఇచ్చి కొనుగోలు చేసింది. కానీ...ఇప్పుడు ఈ సంస్థలోని కీలక ఉద్యోగులంతా వెళ్లిపోతున్నారుప్రపంచవ్యాప్తంగా లేఆఫ్‌లు కొనసాగుతూనే ఉన్నాయి. గతేడాది నుంచి మొదలైన ఈ కోతలు ఇప్పట్లో ఆగేలా కనిపించడం లేదు. రాత్రికి రాత్రే ఉద్యోగం నుంచి తీసేస్తున్నాయి సంస్థలు. కాస్ట్ కట్టింగ్‌లో భాగంగా ఈ నిర్ణయం తీసుకోక తప్పడం లేదని చెబుతున్నాయి. ఇటీవల ఓ కంపెనీ వీడియో కాల్ మాట్లాడుతుండగానే లేఆఫ్‌లు ప్రకటించింది. కేవలం 2 నిముషాల్లోనే అంతా జరిగిపోయింది. రెగ్యులర్ మీటింగ్‌లా అటెండ్ అయిన ఆ ఉద్యోగులకు షాక్ ఇచ్చింది కంపెనీ. ఒకేసారి 200 మంది ఉద్యోగులను తొలగించింది. టెక్ క్రంచ్ వెల్లడించిన వివరాల ప్రకారం కంపెనీ ఫుల్‌టైమ్, పార్ట్‌టైమ్ వర్కర్స్‌తో పాటు కాంట్రాక్టర్‌లనూ ఇంటికి పంపేసింది. గూగుల్ మీట్ కాల్‌లోనే అందరికీ గుడ్ బై చెప్పింది. ఉన్నదే 200 మంది ఉద్యోగులు. వాళ్లందరినీ ఒకేసారి తీసేయడమే సంచలనమైంది. స్వయంగా సీఈవో కాల్‌లోకి వచ్చి షాక్ ఇచ్చాడు. అయితే...ఎందుకీ నిర్ణయం తీసుకున్నారన్నది మాత్రం చెప్పలేదు.

# సగం కానున్న జిల్లాలు..

హైదరాబాద్, జనవరి 12,:పది జిల్లాతో ఏర్పడిన తెలంగాణను గత సీఎం కేసీఆర్.. తన లక్కీనంబర్ కలిసేలా జిల్లాల సంఖ్యను 33కు పెంచారు. అశాస్త్రీయంగా, అసంబంద్ధంగా పాత చిల్లాలను చిలువలు పలువలుగా విభజన చేశారు. రాష్ట్రంలో కొన్ని నియోజకవర్గాలో ఒకటిన్నర నియోజకవర్గమే ఉండడం ఇందుకు నిదర్శనం. ఇక కొన్ని జిల్లాల్లో ఒక నియోజకవర్గం మూడు జిల్లాల్లో ఉంది. దీంతో ఒక ఎమ్మెల్యే మూడు జిల్లా పరిషత్‌లలో ఎక్స్ అఫీషియో సభ్యుడిగా ఉండాల్సిన పరిస్థితి. 2016లో జిల్లాల పునర్ వ్యవస్థీకరణ చేపట్టిన కేసీఆర్ కొడుకు అడిగాడని ఒక జిల్లా.. కూతురు అడిగిందని మరో జిల్లా.. ఎవరూ అడగకపోయినా తన లక్కీ నంబర్ రావడం లేదని మరో జిల్లా.. ఇలా ఇష్టానుసారం జిల్లాలను ప్రకటించారు. పాలనా సౌలభ్యం అని ప్రకటించినా.. అధికారం అంతా ప్రగతిభవన్‌లోనే ఉండడంతో జిల్లాల విభజనతో పెద్దగా ప్రజలకు ఒనగూరింది ఏమీలేదు. రాజకీయ నిరుద్యోగులకు మాత్రం ఉపాధి దొరికింది. కొత్త జిల్లాలతో జిల్లా పరిషత్ చైర్మన్ పదవులు పెరిగాయి. కొత్త మండలాలతో ఎంపీపీ పదవులు పెరిగాయి. రెవెన్యూ డివిజన్లతో ఆర్డీవోలు పెరిగారు. ఇవి మినహా ఏమీ మారలేదు. ఈ నేపథ్యంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆశాస్త్రీయ జిల్లాల విభజనపై పునఃసమీక్షించాలని భావిస్తోంది. జిల్లాల సంఖ్యను కుదించాలనే ఆలోచనలో ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రెండేళ్ల క్రితం జిల్లాల పునర్విభజన చేపట్టారు.




పార్లమెంట్ నియోజకవర్గాన్ని ఒక జిల్లాగా విభజించారు. దీంతో 13 జిల్లాలు ఉన్న ఏపీలో ప్రస్తుతం 23 జిల్లాలు ఏర్పడ్డాయి. శాస్త్రీయంగా జరిగిన పునర్విభజనతో అక్కడ అంతా సాఫీగా సాగిపోతోంది. అంతకన్నా ముందే జిల్లాల పునర్ వ్యవస్తీకరణ చేసిన కేసీఆర్.. ఎక్కడా శాస్త్రీయత పాటించలేదన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి జిల్లాల పునర్విభజనపై ఓ కమిటీని ఏర్పాటు చేసి.. కుందించే ఆలోచనలో ఉన్నారు. ఏపీ తరహాలోనే పార్లమెంట్ నియోజకవర్గాన్ని ఒక జిల్లాగా చేసే ఆలోచనలు ఉన్నట్లు తెలుస్తోంది. 17 పార్లమెంట్ నియోజకవర్గాలను 17 జిల్లాలుగా ఏర్పాటు చేయడంతోపాటు, హైదరాబాద్‌ను రెండు జిల్లాలుగా విభజించి మొత్తంగా 18 జిల్లాలకు పరిమితం చేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో 33 జిల్లాలు ఎందుకని.. జిల్లాల పునర్వ్యవస్థీకరణకు జ్యుడీషియల్ కమిటీ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. దీంతో జిల్లాల కుదింపు అంశం ప్రస్తుతం తెలంగాణలో చర్చనీయాంశమైంది. గత ప్రభుత్వం జిల్లాలను అడ్డగోలుగా, పద్ధతి లేకుండా విడగొట్టిందని రేవంత్ ఇంటర్వ్యూలో విమర్శించారు. దీంతో జిల్లాల సంఖ్యను కుదిస్తారని అంతా భావిస్తున్నారు.ప్రస్తుతం రాష్ట్రంలో 33 జిల్లాలు ఉన్నాయి. ఇందులో ములుగు, జగగిత్యాల, వనపర్తి, నారాయణపేట, గద్వాల, సిరిసిల్ల జిల్లాలు విస్తీర్ణంలో చాలా చిన్నవి. ఈ జిల్లాల్లో కేవలం రెండు అసెంబ్లీ నియోజకవర్గాలే ఉన్నాయి. ఇలాంటి జిల్లాలను ఎత్తివేస్తారని తెలుస్తోంది. మొత్తంగా 33 జిల్లాలను 18 జిల్లాలకు పరిమితం చేస్తారని సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది.అయితే జిల్లాల కుదింపు అంత ఈజీ కాదన్న చర్చ కూడా జరుగుతోంది. ఇప్పటికే అన్ని జిల్లాల్లో కలెక్టరేట్లు నిర్మించారు. జిల్లాకో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేశారు. జోనల్ వ్యవస్థను పునర్వ్యవస్థీకరించారు. లోకల్, నాన్‌లోకల్ కేడర్‌పై స్పష్ట ఇచ్చారు. మరోవైపు జిల్లాల విభజనతో జిల్లా కేంద్రాల్లో భూముల ధరలు బాగా పెరిగాయి. ఈ నేపథ్యంలో జిల్లాలను కుదిస్తే ప్రజల నుంచే వ్యతిరేకత వస్తుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ అంశంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సైతం ఘాటుగా స్పందించారు. ఈ నేపథ్యంలో జిల్లాల అంశాన్ని కదిలిస్తే తేనెతుట్టెను కదిలించినట్లే అన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# సరికొత్త సైబర్ క్రైమ్



హైదరాబాద్, జనవరి 12,: ప్రజల బలహీనతలను ఆసరగా చేసుకుని సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. గతంలో లాటరీ, లక్కీ డ్రా, గిఫ్ట్‌లు, క్రెడిట్ కార్డుల పేరుతో ప్రజలను దోచుకునేవారు. ఇప్పుడు తాజాగా కొత్త పంథా ఎన్నుకున్నారు. తెలంగాణ 'ప్రజాపాలన' దరఖాస్తుదారులే లక్ష్యంగా మోసాలకు పాల్పడుతున్నారు. దరఖాస్తుదారుల బ్యాంక్ ఖాతాలోని డబ్బులు కాజేసేందుకు సైబర్ మోసగాళ్లు కొత్త ప్లాన్ వేశారు.దరఖాస్తు చేసుకున్న వారిలో సుమారు 90 శాతం మంది మహిళలు ఉండటంతో కాల్ చేసి నమ్మించి మోసాలకు పాల్పడుతున్నారు. సైబర్ నేరగాళ్ల బారిన పడి డబ్బులు కోల్పోయిన ఘటనలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. నిజామాబాద్ జిల్లాలో ఇటీవల ఓ మహిళకు కాల్ చేసి ఆమె బ్యాంకు ఖాతా నుంచి రూ.10 వేలు నొక్కేశారు. ఈ ఘటన బుధవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రజాపాలన'లో డిచ్‌పల్లి మండలం బర్దిపూర్ గ్రామానికి చెందిన లావణ్య దరఖాస్తు చేసుకున్నారు. ఈ నెల 3న ఆమెకు గుర్తు తెలియని మహిళ ఫోన్ చేశారు. ప్రజాపాలనలో చేసుకున్న దరఖాస్తు గురించి మాట్లాడారు. అప్లికేషన్ పరిశీలిస్తున్నామని, రేషన్‌కార్డులో తప్పులు ఉన్నాయని చెప్పారు. వాటిని సరిచేయాలని లేకపోతే పథకాలు రావాంటూ భయపెట్టారు. తప్పులను సరిదిద్దాలంటే ఫోన్‌కు వచ్చే ఓటీపీ చెప్పాలని సూచించింది. వారు చెప్పిన విషయాలు నిజమేనని నమ్మిన లావణ్య ఓటీపీ చెప్పింది. వెంటనే ఆమె ఎస్‌బీఐ ఖాతా నుంచి రూ.10 వేలు డ్రా చేసినట్టు మెస్సేజ్ వచ్చింది. మోసపోయానని గుర్తించి బాధిత మహిళ హుటాహుటిన బ్యాంకుకు వెళ్లింది. జరిగిన విషయాన్ని బ్యాంకు అధికారులకు చెప్పి ఖాతాలో ఉన్న మిగతా డబ్బును విత్ డ్రా చేసుకుంది. ఇదే తరహాలో నిజామాబాద్ నగరం గాయత్రినగర్‌కు చెందిన మరో మహిళకు అదే రోజు ఓ అపరిచితురాలు వెరిఫికేషన్ పేరుతో మూడుసార్లు కాల్ చేసింది. మొదటిసారి ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వివరాలు చెప్పాలంటూ అడిగింది. సైబర్ నేరాలపై అవగాహన ఉన్న సదరు మహిళ కాల్ కట్ చేసింది. ఐదు నిమిషాల తర్వాత మరో సారి కాల్ వచ్చింది. దానిని ఆమె లిఫ్ట్ చేయలేదు. మూడోసారి కూడా ఫోన్ రావడంతో సదరు మహిళ గట్టిగా నిలదీసింది. ఎందుకు వివరాలు అడుగుతున్నారని ప్రశ్నించడంతో అటువైపు నుంచి కాల్ కట్ అయింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో ఇటీవల పలువురికి ఈ తరహా ఫోన్లు వచ్చాయి. వారికి అనుమానం వచ్చి పోలీసులకి సమాచారం ఇచ్చారు. దీంతో ఆరా తీసిన పోలీసులకు నివ్వెరపోయే నిజం తెలిసింది. ఇది సైబర్ నేరగాళ్ల పనేనని గుర్తించారు. ప్రజా పాలన దరఖాస్తు దారులకు పోలీసులు పలు సూచనలు చేశారు. ఆరు గ్యారంటీల పేరుతో సైబర్ మోసాలు జరిగే అవకాశం ఉందని, గుర్తు తెలియని వ్యక్తులు కాల్ చేసి ఓటీపీ అడిగితే చెప్పవద్దన్నారు. ఆరు గ్యారంటీలకు ఎంపికయ్యామని సంతోషంలో ఓటీపీ చెప్పి బ్యాంకు ఖాతాలు ఖాళీ చేసుకోవద్దని సూచించారు. ఫేక్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇలాంటి కాల్స్ ఎవరికైనా వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు.

# స్వామి వివేకానంద చరిత్ర ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి




చేవెళ్ల:(ప్రజాపాలన):రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల కేంద్రంలో శుక్రవారం దేశ యువతను మేల్కొల్పిన స్వామి వివేకానంద జయంతి సందర్భంగా వివేకుని విగ్రహ ఆవిష్కరణ జరిగింది.చేవెళ్ల గ్రామానికి చెందిన రాజకీయ సీనియర్ నాయకులు ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.విగ్రహ ఆవిష్కరణకు ముఖ్య అతిథులుగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ హాజరయ్యారు.సభ అధ్యక్షులు గోపాల చారి ఆధ్వర్యంలో కొనసాగింది.విగ్రహ ఆవిష్కరణ జరిగిన అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన వక్తలు,ముఖ్య నాయకులు స్వామి వివేకానంద చరిత్రను కొనియాడారు.అనంతరం అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.... స్వామి వివేకానంద చరిత్ర తెలుసుకున్న ఎవరు కూడా చెడు మార్గంలో నడవారని,చరిత్ర తెలిసినవారు తెలియని వారికి క్లుప్తంగా తెలియజేయాలని సూచించారు.వివేక నందుడు ఒక హిందువులకే పరిమితం కాదని దేశంలో ఉన్న అన్ని కుల మతాలకు ఆదర్శంగా తాను పని చేశాడని,యువత మహనీయుల బాటలో నడిస్తే ప్రపంచంలోనే నెంబర్ వన్ దేశంగా మన దేశం ఉంటుందని,వివేకానంద విగ్రహ ఆవిష్కరణలో పాల్గొనడం మాకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.పార్లమెంట్ సభ్యులు నిరుద్యోగులపై దృష్టి పెట్టి పారిశ్రమలు నెలకొల్పితే యువతకు పెద్ద దిక్కుగా పేరు ఉంటుందని వారికి తెలియజేయడం జరిగింది.అతి త్వరలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు మంచి రోజులు రానున్నాయని సభాముఖంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో.... చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య, కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఇన్చార్జ్ పమేన భీమ్ భరత్,మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి,సొసైటీ చైర్మన్ దేవర వెంకటరెడ్డి,జడ్పిటిసి మాలతి కృష్ణారెడ్డి,ఎంపీటీసీ లు సున్నపు వసంతం,రమణారెడ్డి,సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి,ఉప సర్పంచ్ గంగి యాదయ్య,చేవెళ్ల మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్,యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బి.సుశాంత్,మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్,వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు ఎన్.సి.సి. ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ యువజన దినోత్సవం




హైదరాబాద్ 11 జనవరి ప్రజాపాలన:యాదాద్రి భువనగిరి జిల్లాలో పలుచోట్ల జాతీయ యువజన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకొని ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్.సి.సి. విభాగం అధికారి దూడల వెంకటేశ్ ఆద్వర్యంలో వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల నుండి వివేకానంద విగ్రహ కూడలి వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్.సి.సి అధికారి దూడల వెంకటేశ్ మాట్లాడుతూ.. వివేకానంద అంటేనే యువతకు ఆదర్శమని, ఒక రోల్ మోడల్ అని అన్నారు. యువకులు వివేకానంద ను ఆదర్శంగా తీసుకోవాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ జయంతి సందర్భంగా యువతరం విద్యార్థులు ఒక సంకల్పం తీసుకోవాలన్నారు. వారు తీసుకునే సంకల్పం ఒక గొప్ప లక్ష్యంగా ఉండాలని, ఆ లక్ష్యాన్ని చేరుకునే వరకు విశ్రమించి కూడదని తెలిపారు. అపజయాలు ఎన్నొచ్చినా విజయం సాధించేవరకు విశ్రమించ కూడదని మనవి చేశారు. ఇదే వివేకానంద జాతికి ఇచ్చిన సందేశం గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.సి.సి కాడెట్లు శ్రీజశ్విని, భాను, భావిక, శివకృష్ణ, శివకార్తీక్, వైష్ణవి, అఖిల, భావిక, సంగీత్,విజయ్, సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

